జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక 108 పేజీలు 8 వెల : 5 ఆదివారం 18 జనవరి 2026






## ఆర్టీసీ బస్సులను వినియోగించుకోండి

**కొత్త బస్సులకు మంత్రి అచ్చన్న ప్రారంభం**

శ్రీకాకుళం: ప్రజలు బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివఅద్ధి మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. శనివారం టెక్కలిలో పోలీస్ స్టేషన్ దగ్గర ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులను పూజలు నిర్వహించిన అనంతరం జెండా ఊపి 7 బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ బస్సులు శ్రీకాకుళం-1, 2 టెక్కలి డిపోలకు చెందిన వివిధ రూట్లకు సర్వీసు అందిస్తాయన్నారు. టెక్కలి - శ్రీకాకుళం -అమలాపురం మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, టెక్కలి - విశాఖపట్నం - ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త ఎక్స్ ప్రెస్, టెక్కలి, విశాఖపట్నం, ఇచ్ఛాపురం మార్గంలో ఒక కొత్త బస్సు, శ్రీకాకుళం, విజయవాడ మార్గంలో ఒక కొత్త సూపర్ లగ్జరీ బస్సు, శ్రీకాకుళం -విజయనగరం మార్గంలో ఒక ఎక్స్ ప్రెస్, శ్రీకాకుళం - బత్తిలి మార్గంలో ఒక అ÷-దదె ప్లలె వెలుగు, శ్రీకాకుళం ? విశాఖపట్టణం మార్గంలో ఒక అ÷-దదె అల్ట్రా డీలక్స్ బస్సులు ఆయా రూట్లలో ప్రజలకు సర్వీసులు అందిస్తాయన్నారు.



# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్

మన రాష్ట్రానికి వరం అని అన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూనే టెక్నాలజీని వాడుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగినా స్వగ్రామాన్ని మర్చిపోకూడదు. ఆలోచనలు ఆచరణలో పెట్టేవారు చాలా కొద్ది మందే ఉంటారు. వారిలో చలమలశెట్టి అనిల్ ఒకరు. చరిత్రను తిరగరాయడంలో తెలుగువాడు ముందున్నందుకు గర్వంగా ఉంది.

**గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి ప్రత్యేక ప్రోత్సాహం**

**గ్రీన్ అమ్మోనియా ప్లాంట్‌కు సిఎం శంకుస్థాపన**

**2027 నాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న చంద్రబాబు**

**గ్రీన్ అమ్మోనియా ఓ మైలు రాయి అన్న పవన్ కళ్యాణ్**

కాకినాడ: గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్‌ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాకినాడలో రూ.18వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుకు చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 'గ్రీన్ అమ్మోనియా.. భవిష్యత్తులో పెను మార్పునకు నాంది. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి బాగా పెంచాలని ప్రధాని మోదీ కోరుతున్నారు. 2014లోనే మా ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీకి నాంది పలికింది. ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియాకు నాంది పలికాం అని అన్నారు. కాకినాడలో ఏర్పాటయ్యేది ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ. 2027 జూన్ నాటికి మొదటి దశ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ కానుందని చంద్రబాబు అనానారు. బొగ్గు వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటోంది. కాలుష్యం వల్ల సముద్రంలోనూ పెను మార్పులు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు వెయ్యి కి.మీ సముద్ర తీరం ఉంది. 20 పోర్టులు ఏర్పాటు కానున్నాయి. ప్రపంచంలో ఎండ పుష్కలంగా ఉండేది మనదేశంలోనే. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ .. ఆనాడు ఎన్టీఆర్ చొరవతో కాకినాడకు నాగార్జున ఫెర్టిలైజర్స్ కంపెనీ వచ్చింది. కాకినాడ గురించి భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా చర్చించుకుంటారు. ఇలాంటి పరిశ్రమలకు అనుకూలమైన పరిస్థితులన్నీ ఇక్కడ ఉన్నాయి. ప్రజలకు మేలు జరిగే ఆలోచనలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేస్తోంది. 2047 నాటికి మన రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవుతుందని అన్నారు. గ్రీన్ అమ్మోనియా వల్ల వ్యవసాయ రంగానికి మేలు జరుగుతుందని అన్నారు. ప్రకృతి సేద్యం పెరగడమే అందరి ఆరోగ్యాలకు శ్రీరామ రక్ష. ఎరువులు, పురుగుమందుల వినియోగం బాగా తగ్గించాలి.

గ్రీన్ అమ్మోనియాను ఏ దేశానికైనా ఎగుమతి చేసే అవకాశం ఉందని సీఎం అన్నారు. బలమైన సంకల్పం ఉంటేనే ఏదైనా సాధించగలమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తాను పుట్టి పెరిగిన కాకినాడకి అనిల్ ఎంతో చేస్తున్నారని అభినందించారు. అనేక కష్టాలను తట్టుకుని ఏఎమ్ గ్రీన్ కంపెనీ పెట్టారు. పర్యావరణాన్ని పరిరక్షించు కుంటూ ముందుకెళ్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్ దిశగా మనం వేసే అడుగులు చాలా కీలకం. క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తు న్నాం అన వివరించారు. కాలుష్య రహిత ఇంధన ప్రయాణంలో ఇదో మైలురాయి. రాష్ట్ర సుస్థిరాభివృద్ధిలో ఇది గేమ్ ఛేంజర్ కానుంది. ఈ ప్రాజెక్టు వల్ల వేల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతారని అన్నారు. గత ప్రభుత్వంలో పారిశ్రామికవేత్తల ఇబ్బందులు తెలుసు. పార్టీలు మారవచ్చు.. కానీ, ప్రభుత్వ వ్యవస్థ శాశ్వతం అని పవన్ అన్నారు.

## బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి



**తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది**

**చొరబాటుఆరులకు తృణమూల్ అండతో నష్టం**

**అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు**

**బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు**

**మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ**

2లో..



2లో..

## బంగ్లాలో ఆగని హింస

**మరో హిందూ యువకుడి దారుణ హత్య**

## జగన్ చర్యలతో అమరావతికి ఐదేళ్ల కష్టం




2లో..

**భూములిచ్చిన రైతులను నానా యాతన పెట్టారు**

**మూడు రాజధానుల పేరుతో డ్రామాలు**

**మండిపడ్డ మంత్రి కొలుసు పార్థసారథి**



# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

**నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం**

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరనున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్స్క్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం చంద్రబాబు అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడించారు.

## ఏప్రిల్ కోటా సేవల విడుదలకు రంగం సిద్ధం

**19న విడుదల చేయనున్న టిటిడి**



తిరుమల: భక్తుల సౌకర్యార్థం 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన టికెట్లను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఎలక్ట్రానిక్ లక్కీడిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి.

22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అ÷-దదె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని తితిదే అధికారులు సూచించారు.

**సికింద్రాబాద్ అస్తిత్వం దెబ్బతీసేలా చర్యలు**

**సికింద్రాబాద్‌పై పోరాటం ఆపేది లేదు**

**ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం

'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు..



2లో..

## గుజరాత్‌లో మారుతి సుజుకీ భారీ పెట్టుబడి

**రూ.35 వేల కోట్లతో కొత్త కార్ల తయారీ పరిశ్రమ**

గాంధీనగర్:ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ గుజరాత్‌లో మరో ప్లాంట్ ఏర్పాటు చేయబోతోంది. ఖోరజ్ వద్ద రూ.35 వేల కోట్ల వ్యయంతో కొత్త కార్ల తయారీ పరిశ్రమను నెలకొల్పనుంది. ఏటా 10 లక్షల కార్ల తయారీ లక్ష్యంగా ఏర్పాటువుతున్న ఈ ప్లాంట్ ద్వారా 12 వేలమందికి నేరుగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇందుకోసం గుజరాత్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ 1750 ఎకరాలను మారుతీ సుజుకీకి కేటాయించింది.గాంధీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ ఎండీ హితాచీ తకేయూచీ పెట్టుబడుల ధ్రువీకరణ పత్రాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌కు అందజేశారు. భారత ఆటోమొబైల్ హబ్స్‌లో గుజరాత్ ఒకటిగా నిలిచిందని, ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులను ఆకర్షిస్తోందని సీఎం 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారత్-జపాన్ భాగస్వామ్యాన్ని ప్రశంసించారు.



## తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ

**విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి**

హైదరాబాద్:తెలంగాణలో భారీగా ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. మున్సిపల్ షెడ్యూల్ విడుదలకు ముందే అధికారుల బదిలీ జరగడం విశేషం. ఈ క్రమంలో 20మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఐజీగా అభిషేక్ మహంతి నియమితులయ్యారు. లాజిస్టిక్స్ ఎఉగా గజారావు భూపాల్, ఇంటెలిజెన్స్ డిఐజిగా ఆర్.భాస్కరన్, ఫ్యూచర్ సిటీ అడిషనల్ సీపీగా చందన దీప్తి, సైబరాబాద్ డిసిపిగా టి.అన్నపూర్ణ, ట్రాఫిక్-3 డిసిపిగా రాహుల్ హెగ్డే బదిలీ అయ్యారు. అలాగే అఎఆ ఎస్పీగా ఆర్.వెంకటేశ్వర్లు, హైదరాబాద్ క్రైమ్ డిసిపిగా ఎస్.చైతన్యకుమార్, ట్రాఫిక్-1 డిసిపిగా అవినాష్ కుమార్, ట్రాఫిక్-2 డిసిపిగా కాజల్, సైబరాబాద్ కమిషనరేట్ డిసిపిగా శేషాద్రిని రెడ్డి, మల్కాజ్‌గిరి కమిషనరేట్ డిసిపిగా రాహుల్ రెడ్డి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డిసిపిగా శివం ఉపాధ్యాయ, మల్కాజ్‌గిరి ట్రాఫిక్-2 డిసిపిగా వి.శ్రీనివాసులు బదిలీ అయ్యారు.

## జనవరి 28 నుండి 31వరకు మేడారం జాతర



ములుగు: రెండేళ్లకోమారు జరిగే మేడారం జాతర ఈ యేడు జనవరి 28 నుండి 31 వ తేదీ వరకు జరుగుతుంది. జాతర మొదటి రోజైన 28న కన్నేపల్లి నుంచి సారలమ్మను గద్దెకు తీసుకు వస్తారు. అదే రోజు కొండాయి నుండి గోవిందరాజులును, పూనుగుండ్ల నుండి పడిగిద్దరాజులను గద్దెలపై ప్రతిష్టింప చేస్తారు. రెండవ రోజున 29నసమ్మక్కను చిలుకల గుట్ట నుండి పూజార్లు తీసుకోని వచ్చి గ్దదెపై ప్రతిష్టింప చేస్తారు. మూడో రోజున శుక్రవారం పూర్తి మొక్కుల చెల్లింపు, నాలుగవ రోజు సాయంత్రం దేవ దేవతలను తిరిగి వన ప్రవేశం చేస్తారు. వంశపారంపర్యంగా వస్తున్న ఆదివాసులే పూజార్లు కావడం ఈ జాతర పూర్తిగా ఆదివాసీ సాంప్రదాయాల ప్రకారం నిర్వహించడం ప్రత్యేకత. తమ కోర్కెలు తీర్చమని భక్తులు అమ్మవార్లకు బంగారం (బెల్లము) నైవేద్యంగా సమర్పించుకుంటారు. తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో జరిగే అతిపెద్ద, విశిష్ట ఆదివాసిల జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. ఈ సంవత్సరం జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, చత్తీస్ గఢ్, జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాల నుంచి సుమారు కోటిన్నరకు పైగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఇది ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరగా పేరొందింది. 12వ శతాబ్దంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల ప్రాతంలోని పొలవాసను పాలించే ఆదివాసి దొర మేడరాజు ఏకైక కుమార్తె సమ్మక్కను ఆయన మేనల్లుడైన మేడారం పాలకుడు పగిడిద్దరాజు కిచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు సారలమ్మ, జంపన్న ఇద్దరు సంతానం. కాకతీయులకు ప్రతీ సంవత్సరం చెల్లించే కప్పం కట్టలేదన్న కారణంతో కాకతీయ ప్రభువు మొదటి ప్రతాపరుద్రుడు పొలవాసపై దండెత్తుతాడు. ఆయన దాడికి తట్టుకోలేక మేడరాజు మేడారం పోయి అజ్ఞాత వాసం గడుపుతుంటాడు. మేడారాన్ని పాలించే పగిడిద్దరాజు కాకతీయుల సామంతునిగా వుంటూ కరువు కాటకాల కారణంగా కప్పం కట్టలేక పోతాడు. కప్పం కట్టకపోవడం, మేడరాజుకు ఆశ్రయం కల్పించడం, కోయ ఆదివాసిల సార్వభౌమునికి వ్యతిరేకంగా తిరుగుబాటు భావాజాలాన్ని నూరిపోసి రాజ్యాధికారాన్ని ధిక్కరిస్తున్నాడనే కారణాలతో పగిడిద్దరాజుపై ఆగ్రహం చెందిన ప్రతాపరుద్రుడు అతడిని అణచివేయడానికి తన ప్రధానమంత్రి యుగంధరుడితో మాఘ శుద్ధ పౌర్ణమి రోజున మేడారంపై దండెత్తుతాడు. సాంప్రదాయ ఆయుధాలు ధరించి పోరాడిన పగిడిద్దరాజు, సమ్మక్క, సారక్క, జంపన్న, గోవిందరాజులు విరోచితంగా పోరాటం చేసినప్పటికీ సుశిక్షుతులైన అపార కాకతీయ సేనల ధాటికి తట్టుకోలేక పగిడిద్దరాజు, సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు యుద్ధంలో మరణిస్తారు. పరాజయ వార్త విన్న జంపన్న అవమానాన్ని తట్టుకోలేక సంపెంగ వాగులో దూకి ఆత్యహత్యకు పాల్పడతాడు. అప్పటి నుంచి సంపెంగవాగు జంపన్న వాగుగా ప్రసిద్ధి చెందింది.ఇక సమ్మక్క యుద్ధ భూమిలో కాకలు తీరిన కాకతీయుల సైన్యాన్ని ముప్ప తిప్పలు పెడుతుంది. ఆదివాసి మహిళ యుద్ధ నైపుణ్యానికి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యచకితుడు అవుతాడు. చివరికి సమ్మక్కను కాకతీయుల సైన్యం వెనుక వైపు నుండి బరిసెతో పొడుస్తారు. శత్రువుల చేతిలో దెబ్బతిన్న సమ్మక్క రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్టవైపు వెళుతూ మార్గమధ్యములోనే అదృశ్యమవుతుంది.

## తిరుగు ప్రయాణంలో జనం

### రద్దీ తట్టుకునేలా ట్రాఫిక్ మళ్లింపు

నల్లగొండ: సంక్రాంతి రద్దీ నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. పండగ అనంతరం ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65 విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. చిట్యాల, పెద్దకాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశాలు ఉండటంతో.. పోలీసులు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించారు. గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలను దారి మళ్లిస్తున్నారు. గుంటూరు-మిర్యాలగూడ-హాలియా- చింతపల్లి- మాల్ మీదుగా హైదరాబాద్‌కు వాహనాల మళ్లింపు చేపట్టారు. మాచర్ల- సాగర్- పెద్దవూర- చింతపల్లి- మాల్ మీదుగా వాహనాలను దారి మళ్లిస్తున్నారు. విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు కోదాడ- మాల్ మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు. ఎన్‌హెచ్-65పై ట్రాఫిక్ జామ్ ఏర్పడితే చిట్యాల నుంచి భువనగిరి మీదుగా వాహనాలను దారిమళ్లించనున్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## లక్కీడ్రా లపేరుతో మోసలు

హైదరాబాద్ సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.

ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎ÷-లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు.

# బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి

కోల్‌కతా: బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది ప్రథమార్థంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షీదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళ్తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్దిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. ఈ సందర్భంగా బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్దిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.



## పట్టాలకెక్కిన తొలి వందేభారత్ స్లీపర్

### మాల్దాలో జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని

కోల్‌కతా: భారత్‌లో తొలి వందేభారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో జరిగిన కార్యక్రమంలో ఈ అధునాతన రైలును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు స్లీపర్ రైల్లో ప్రయాణించే విద్యార్థులతో మోదీ ముచ్చటించారు. రైలు లోపలికి వెళ్లి అందులోని సౌకర్యాలను ప్రధాని పరిశీలించారు. పశ్చిమ బెంగాల్‌లోని హావ్‌డా- నుంచి అస్సాంలోని గువాహటి (కామాఖ్య) మధ్య ఈ రైలు రాకపోకలు సాగించనుంది. వందేభారత్ స్లీపర్ రైలు గంటకు 180 కి.మీ. గరిష్ఠ వేగాన్ని సాధించగలిగింది. రైల్వే భద్రత కమిషనర్ (సీఆర్ఎస్) సమక్షంలో కోటా (రాజస్థాన్) నుంచి నాగ్దా (మధ్యప్రదేశ్) మధ్య తుది పరీక్షలు నిర్వహించగా రైలు ఈ వేగాన్ని చేరుకుంది. గాజు గ్లాసుల్లో నీళ్లు నింపి ఒకదానిపై ఒకటిగా ఈ రైలింజిన్‌లో ఉంచినా.. రైలు గరిష్ఠ వేగాన్ని చేరుకున్నప్పుడు కూడా ఏమాత్రం నీళ్లు తొణకకపోవడాన్ని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గతంలో సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ఈ రైల్లో 16 కోచ్‌లు ఉన్నాయి. వీటిలో ఆకర్షణీయమైన (ఏసీ) స్లీపర్ బెర్తులు, అధునాతన సస్పెన్షన్ వ్యవస్థ, నిప్పును గుర్తించే వ్యవస్థలు, సీసీటీవీ నిఘా వంటివి ఉంటాయి. విమానంలో ప్రయాణించిన అనుభూతిని కలిగించేలా ఇందులో సౌకర్యాలను ఏర్పాటుచేశారు. ఇందులో కనీస ఛార్జి రూ.960 నుంచి ప్రారంభమవుతుంది. ఆర్ఏసీ, వెయిటింగ్ లిస్ట్ వంటి వాటిని ఇందులో అనుమతించరు.

# పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును కేసీఆర్ నిర్లక్ష్యం



మహబూబ్‌నగర్: దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ.23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్ధండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బంగ్లాలో ఆగని హింస

### మరో హిందూ యువకుడి దారుణ హత్య

ఢాకా: బంగ్లాదేశ్‌లో మైనారిటీలే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా మరో హిందువును కారుతో తొక్కించి మరీ దారుణంగా హత్య చేశారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాల ప్రకారం రాజ్‌బరిలోని కరీం ఫిల్లింగ్ స్టేషన్‌లో రిపోన్ సాహా (30) పనిచేస్తున్నాడు. శుక్రవారం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ(బిఎన్‌పి) రాజ్‌బరి జిల్లా యూనిట్ మాజీ కోశాధికారి అబుల్ హాషేమ్ పెట్రోల్ కోసం వచ్చాడు. పెట్రోల్ కొట్టించుకున్నాక డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించాడు. రిపోన్ డబ్బు ఇవ్వాల్సిందిగా హాషేమ్‌ను అడగ్గా అతడిపైకి కారుతో దూసుకెళ్లాడు. కారు తనపై నుంచి వెళ్లడంతో తీవ్రగాయాల పాలైన రిపోన్ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అబుల్ హాషేమ్‌ను, అతడి కారు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జగన్ చర్యలతో అమరావతికి ఐదేళ్ల కష్టం



అమరావతి: మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని మంత్రి కొలుసు పార్థసారథి ఘాటు విమర్శలు చేశారు. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు. ఈ మేరకు రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి - బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని మంత్రి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు..

ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. పీపీపీ విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రాని వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు. జగన్‌కు నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే.. రాజధానిపై ఉన్న సందేహాలను అసెంబ్లీకి వచ్చి చర్చించాలి తప్ప, బయట ఉండి విష ప్రచారం చేయడం సరైన రాజకీయ ధోరణి కాదన్నారు. 2027-28 నాటికి అంతర్జాతీయ స్థాయి అమరావతిని, అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

# తుగ్లక్ పాలన ఏంటో చూస్తున్నాం



హైదరాబాద్:హైదరాబాద్, సికింద్రాబాద్ కు ఎంతో చరిత్ర ఉందని.. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని తొలగించే విధంగా చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో తుగ్లక్ గురించి పుస్తకాల్లో చదువుకున్నాం.. ప్రత్యక్షంగా తుగ్లక్ అంటే ఎలా ఉంటాడో కనిపిస్తుందని విమర్శించారు. మొట్టమొదటి పని టీఎస్‌ను టీజీగా చేశారు.. దీనివల్ల ఏ పేదవాడికి న్యాయం జరిగిందో తెలియదు.. తెలంగాణ తల్లిని తీసేసి కాంగ్రెస్ తల్లిని తీసుకొచ్చి పెట్టారన్నారు. ప్రజల దగ్గరికి పాలన పోవాలని అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలని వీకేంద్రీకరణను ఒక విశాల దృక్పథంతోనే కేసీఆర్ ప్రారంభించారని.. కొత్త గ్రామాలు మండలాలు రెవెన్యూ డివిజన్లు జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని.. హైదరాబాదులోనూ వార్డులను జోన్లను పెంచడం జరిగిందన్నారు. వాటికి అభివృద్ధి నిధులను కూడా అధికంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ అనేది తెలంగాణ ప్రజల గొప్ప అస్తిత్వం చిహ్నాలు.. కానీ రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లకు నిర్ణయం వలన సికింద్రాబాద్‌కి చారిత్రక గుర్తింపు పూర్తిగా పోయేటట్లు ఉన్నదని అభిప్రాయపడ్డారు. సికింద్రాబాద్లోని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై.. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలంతా సంఘటితమై.. మా పార్టీని ఆహ్వానించడం జరిగిందని.. అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు మొత్తం మా పార్టీకి చెందిన వార అన్నారు. సికింద్రాబాద్లో పుట్టిన బిడ్డలుగా సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్నారు.. అధికారం ఇచ్చింది పట్టణాల అస్తిత్వాలను ప్రజల అస్తిత్వాలను గుర్తు లేకుండా చేరుపడం కోసం కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.. 'అధికారం ఇచ్చింది గ్యారెంటీలను అమలు చేయడానికి అధికారం ఇచ్చింది ప్రజలు వారికి మంచి చేయాలని.. కానీ ఇలాంటి ఒక్క పని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి చేయడం లేదు.. హైదరాబాద్ నగరంలో రెండు సంవత్సరాలుగా ఒక్క ఇటుక కూడా పెట్టలేదు.. ఒక్క రోడ్డు కూడా వేయలేదు ఒక ఇల్లు కూడా కట్టలేదు.. కానీ నగరం మొత్తం తన విధ్వంసం ప్రణాళికలతోని ముందుకు పోతున్నారు.. ఈరోజు శాంతి ర్యాలీ పేరుతో సికింద్రాబాద్ ప్రజలు ప్రజాప్రతినిధులు ఒక కార్యక్రమాన్ని శాంతియుతంగా చేపట్టారు.. ప్రజల కోరిక మేరకు ప్రజాప్రతినిధులని కోరిక మేరకు తెలంగాణ భవన్ నుంచి బయలుదేరి వెళ్తామని సిద్ధంగా ఉన్నాం.. కానీ నిన్న రాత్రి వరకు అనుమతి ఉందని చెప్పి, ఇప్పుడు అనుమతి లేదని

చెప్పి వేలాది మందిని కార్పొరేటర్లను, మాజీ కార్పొరేటర్ లను పార్టీ సీనియర్ నాయకులను సాధారణ ప్రజలను ఎక్కడికి అక్కడ అరెస్టు చేశారు.. ఇంత అరాచకంగా అక్రమంగా పనిచేస్తున్న ప్రభుత్వం అధికారం శాస్వతంగా కాదని గుర్తుపెట్టుకోవాలి.. ఇప్పుడున్న పదవిలో ఎల్లకాలం కొనసాగరని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాసయాదవ్, కాలె యాదయ్య, కెపి వివేకానంద, ఎమ్మెల్సీలు దేశపతి, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జనంపల్లి సర్పంచ్

**ఉదయం న్యూస్ వనపర్తి**



పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామ సర్పంచ్ పద్మా హనుమంతు గారు శనివారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారిని నంది హిల్స్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే సర్పంచ్ పద్మమ్మ హనుమంతు గార్లతో పాటు వార్డు సభ్యులు బాల చంద్రయ్య పరుశురాం రాములు నాగేంద్రం గార్లకు శాలువల తో సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా పాటుపడాలని తన సహకారం ఎప్పుడూ ఉంటుందని సూచించారుకార్యక్రమంలో గ్రామ నాయకులు మాధవరెడ్డి, బాలకృష్ణ, కృష్ణకుమార్, వెంకటేశ్వర రెడ్డి, హరీష్, ఖాన్, నాగేష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వైసిపిలో విడి టీడీపీ లో చేరికలు

**దొన్నుదొర ఆధ్వర్యంలో కండువా కప్పి టీడీపీ పార్టీ లో ఆహ్వానించారు**

**(అరకులోయ ఉదయం న్యూస్ )**



అరకునియోజకవర్గ అనంతగిరి మండలం వెలమామిడి గుమ్మంతి పోడెల్తీ గ్రామాలకు చెందిన 50 కుటుంబలు వైసిపి ని విడి శనివారం టీడీపీ చేరారు అరకులోయ మండల కేంద్రంలో టీడీపీ ఇంచార్జి విజయనగరం ఆర్టీసీ జోనల్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు టీడీపీ లో వెలమామిడి గుమ్మంతి పోడెల్తీ గ్రామాల వైసిపీ కార్యకర్తలు సుమారు 50 కుటుంబాలు అరకులోయ నియోజకవర్గ ఇంచార్జ్ దొన్నుదొర పార్టీ కార్యాలయం లో కండువా కప్పి టీడీపీ లో ఆహ్వానించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసం నింపుతూ ఉంది అన్నారు అదే విశ్వాసం వెలమామిడి గుమ్మంతి పోడెల్తీ గ్రామ ప్రజలు టీడీపీ లో చేరడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో పి మోహన్ రావు టి. అప్పారావు పి. వెంకటరావు అప్పన్న బీమన్నా పి.నాగేశ్వరావు కొండబాబు చరణ్ సాయిరాం కొండలరావు తాతరావు జె. కొండబాబు బొంజిబాబు సోమ్మన్న అప్పారావు కాంతమ్మ బీమన్నా పందన్న లక్ష్మణ్ మాజి వార్డునెంబర్ చిన్న పెస కమిటీ సుశాంత్ లక్ష్మణ్ రావు మాజి సర్పంచ్ లక్ష్మి మనోజ్ ఎస్.రాంబాబు శివాజీ రంగారావు దేముడు సోమ్మాన రామరావ్వ అప్పలకొండ చిన్నరావు గణేష్ సన్యాసి రావు శంకరావు బుధ్రన్న తదితరులు పాల్గొన్నారు

## ఆదోని జిల్లా సాధనకై చేపట్టిన 40 వ రోజు రిలే నీరహర దీక్షలకు మద్దతు తెలియజేసిన,

**ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎరుకల కృష్ణ**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో ఆదోని జిల్లా కేంద్రంగా ప్రకటించాలని చేపట్టిన రిలే నిరహార దీక్షలో 40 వ రోజున ప్రజా సంఘాల నాయకులు నాగన్న ,వెంకటేష్, బతకన్నా, ఎల్లప్ప దీక్షలో కూర్చుని మద్దతు తెలియజేశారు, ఈ సందర్భంగా దీక్షలకు మద్దతుగా వై హెచ్ పి ఎస్ ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ దీక్షలకు మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన జేఏసి నాయకులు కమల గణేష్, శేఖర్ నాయుడు ,అఫ్రిద్ ,కాజా , సత్తన్న, రాజు, బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ రాయలసీమ జిల్లాలోని కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తూ అభివృద్ధి చేయలేకపోతున్నారని, మా పశ్చిమ ప్రాంతమైన ఐదు నియోజకవర్గాల ప్రజలు ఆదోని జిల్లా కావాలని ఎన్నో సంవత్సరాల నుండి పాలక ప్రభుత్వాలకు విన్నవించుకున్నప్పటికీ పట్టీ పట్టనట్లు ఉండడాని పశ్చిమ ప్రాంత ప్రజలు కూడా గమనిస్తున్నారని , ఆదోని జిల్లా ఏర్పాటుకు ఐదు నియోజకవర్గాలకు పరిపాలన సౌలభ్యం ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయడానికి భౌగోళికంగా అన్ని వసతులు ఉన్నాయని ,ఈ ప్రాంతానికి విద్య, వైద్యం ,త్రాగు సాగునీరు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలు తమ భూములను మూడు పంటలు పండించుకుని తమ కుటుంబాలను పోషించుకుంటూ ఈ ప్రాంత అభివృద్ధి ని కోరుకుంటున్నారని , పశ్చిమ ప్రాంతంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు కూడా ఆదోని జిల్లాతో నే పూర్తి అవుతాయని రాష్ట్ర కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ యొక్క పక్షిమ ప్రాంత ప్రజల కోరిక ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, ప్రసాద్, బాలరాజు ,యూసోపు, జయన్న తదితరులు పాల్గొన్నారు


## రైల్వే గూడ్స్ ఢీకొని వ్యక్తి మృతి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



రైల్వే గూడ్స్ ఢీకొని తుగ్గలి గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు.శనివారం రోజున మధ్యాహ్న సమయంలో 336/25--27 కిలోమీటర్ల వద్ద లబ్బాల మోరి సమీపంలో రైల్వే గూడ్స్ తగిలి మంకె సునీల్ కుమార్ (36) సన్నాఫ్ మంకీ మారెళ్ళ మల్లికార్జున మృతి చెందినట్లు రైల్వే అధికారులు తెలియజేశారు. మృతి చెందిన సునీల్ కు భార్య సోమేశ్వరి,ఇద్దరూ కుమారులు కలరని గ్రామ ప్రజలు తెలియజేశారు.కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టినట్లు రైల్వే పోలీసులు తెలియజేశారు.


## నేడు రాతన గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం



తుగ్గలి:ఉదయం న్యూస్: తుగ్గలి మండల పరిధిలోని గల రాతన గ్రామం నందు ఉదయం 9 గంటలకు పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు కేఈ శామ్ బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాతన గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పించి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.కావున ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,ఎన్టీఆర్ అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.

## ఎమ్మెల్యేను పరామర్శించిన వైసీపీ పార్టీ నాయకులు.

**హొళగుంద,ఉదయం న్యూస్:**



గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నందు మోకాళ్ళ ఆపరేషన్ చేసుకుని విశ్రాంతి తీసుకుంటున్న ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షిని మండల వైసీపీ పార్టీ నాయకులు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరగా కోలుకుని ప్రజల్లోకి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కో- కన్వీనర్ లక్ష్మన్న,జిల్లా ఉపాధ్యక్షులు గిరి,వైసిపి నాయకులు గాదిలింగ,వెంకటేష్,రఫీక్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇరాన్‌లో అస్థిర పరిస్థితులు

న్యూఢిల్లీ:ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు' అని చెప్పుకొచ్చారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు. ఓ ఇంజనీర్ మాట్లాడుతూ.. 'ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి' అని అన్నారు.

## బృహన్ ముంబైలో బిజెపి కూటమి గెలుపు

ముంబై: బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 25 ఏళ్ల తర్వాత ఉమ్మడి శివసేన ఆధిపత్యానికి గండిగొట్టి బీజేపీ, శివసేన మహాయుతి కూటమి ఘనవిజయం సాధించడంపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ సంతోషం వ్యక్తం చేశారు. ఇది తమ అందరికీ గొప్ప విజయమని అన్నారు. బీఎంసీ ఎన్నికల్లో సాధించిన చారిత్రక విజయానికి ప్రధాని నరేంద్ర మోదీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, పార్టీ నేతలు,

కార్యకర్తలకు అభినందనలు తెలిపారామె. ఇదే సమయంలో గతంలో ముంబైలోని తన ఆఫీసు కూల్చివేత ఘటనను గుర్తు చేసుకుంటూ ఉద్ధవ్ ఠాక్రే పార్టీపై విమర్శలు గుప్పించారు. గతంలో నన్ను వేధించిన వారిని, నా ఇంటిని కూల్చేసిన వారిని, మహారాష్ట్ర నుంచి వెళ్లిపోవాలని బెదిరించిన వారిని ఇప్పుడు రాష్ట్రమే వదిలేసింది.

## టిఎన్‌జివో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

హైదరాబాద్: టిఎన్‌జివో యూనియన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్ లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఆవిష్కరించారు. శనివారం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో వీటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు పలువురు పాల్గొన్నారు.

## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

**నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం**

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరనున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్క్స్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం చంద్రబాబు అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడించారు.

## గ్రామస్థాయిలో ఉద్యోగుల అటెండెన్స్

**పేస్ రికగ్నేషన్‌కు ప్రభుత్వం నిర్ణయం**

అమరావతి: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పని తీరును మరింత పర్యవేక్షించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల అటెండెన్స్ కోసం ఫేస్ రికగ్నిషన్ ఆధారిత మొబైల్ యాప్‌ను తప్పనిసరి చేయాలని నిర్ణయించింది. ఇకపై ఈ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యాలయ సమయాలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆలస్యం, గైర్హాజరు లాంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. ఇక, ప్రస్తుతం రీ-సర్వే కార్యక్రమాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు మాత్రం ఈ అటెండెన్స్ యాప్ నుంచి తాత్కాలిక మినహాయింపు ఇవ్వనున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఫీల్డ్‌లో పని చేస్తున్న వారి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కాగా, ఇటీవల కొంతమంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆఫీసుల్లో అందుబాటులో ఉండటం లేదన్న ఫిర్యాదులు అధికారుల దృష్టికి వచ్చాయి. ప్రజలకు సక్రమంగా సేవలు అందడం లేదని, కార్యాలయాల్లో ఉద్యోగులు కనిపించకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి అని సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. కాగా, ప్రజలకు నేరుగా సేవలు అందించే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఉద్యోగుల పని తీరును మెరుగుపరచడం, జవాబుదారీతనం పెంచడం లక్ష్యంగా ఈ ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ యాప్‌ను తీసుకొస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇక, ఈ కొత్త విధానం అమలుతో గ్రామ, వార్డు సచివాలయాల్లో సేవలు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా అందనున్నాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## సర్క్యులర్ ఎకానమీ లో భాగంగా వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను పటిష్టపరిచాలి

**పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్ షిప్ లకు సంబంధించి ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**కర్నూలు , జనవరి 17 :**

వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ పటిష్టత, పబ్లిక్, ప్రైవేట్, భాగస్వామ్య ప్రాజెక్టుల ఏర్పాటు పై చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో సర్క్యులర్ ఎకానమీ,పబ్లిక్, ప్రైవేట్, భాగస్వామ్య ప్రాజెక్టుల ఏర్పాటు పై కలెక్టర్ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యర్థాల నుంచి సంపద సృష్టి, వనరుల పునర్వినియోగంపై చర్చించారు..వస్తువులను పారవేయకుండా, వాటిని తిరిగి ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడం జరగాలన్నారు. నగర పాలక సంస్థలు, పంచాయతీల్లో జీరో వేస్ట్ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. పంటలకు సంబంధించిన వ్యర్థాల ద్వారా అవసరమైన వస్తువులు, సంచులు, తాళ్ళు, ప్లేట్లు తదితరాలను తయారు చేయటం, వనరుల పునఃవినియోగం, మరమ్మత్తు, పునరుద్ధరణ, ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయడం, తద్వారా వ్యర్థాలను తగ్గించి, ప్రజల అభివృద్ధికి దోహదపడే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేయడం లాంటి కొత్త అంశాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం ( పి పి పి ) ద్వారా ప్రాజెక్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హొటళ్లు, ఉద్యోగాలు కల్పించే సంస్థలు, పరిశ్రమలు, కన్వెన్షన్ హాల్ లు, కోల్డ్ స్టోరేజ్ లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు, రిక్రియేషన్ సెంటర్ లు,వేస్ట్ టు ఎనర్జీ తదితర ప్రాజెక్టులను ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఇందుకోసం తగిన స్థలాలను గుర్తించాలని, ఈ అంశంపై పది రోజుల్లోపు నివేదికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..అలాగే పి పి పి మోడ్ లో పాల్గొన్నదల్చిన వారిని కూడా గుర్తించి, ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ , పరిశ్రమల శాఖ జి.ఎమ్.జవహర్ బాబు , సిపిఓ భారతి , డిపిఓ భాస్కర్ , మెప్మా పి.డి. శ్రీనివాసులు , డి.ఆర్.డి.ఏ ఏపీడీ నరసమ్మ , ఏ.పి.ఎం.ఐ.పి ఏ పి డి అశోక్ కుమార్ పాల్గొన్నారు.డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , ఆదోని , పత్తికొండ ఆర్డీవోలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్, మున్సిపల్ కమిషనర్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.రీసైక్లింగ్ సంస్థల ఏర్పాటు ద్వారా జిల్లా ను ఆర్థికముగా బలోపేతం చేసే చర్యలు ప్రభుత్వ , ప్రవేటు , పబ్లిక్ పార్టనర్ షిప్ ల ద్వారా సంస్థలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలిజిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి కర్నూలు , జనవరి 17 :- రీసైక్లింగ్ ఆర్థిక వ్యవస్థలు ఏర్పాటు , ప్రభుత్వ , ప్రైవేటు , భాగస్వామ్య ప్రాజెక్టుల ఏర్పాటు పై వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి కలెక్టరేట్ లో అధికారుల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... పుష్కళంగా అందుబాటులో ఉండే అన్ని రకాల చెత్త నుండి ఉదాహరణకు పెద్ద గ్రామపంచాయతీలలో పంటలకు సంబంధించిన వ్యర్థాల ద్వారా మనకు అవసరమైన వస్తువులు , సంచులు , తాళ్ళు , ప్లేట్లు మొదలగునవి తయారు చేయటము మరియు నిరుపయోగ అరటి చెట్లు , ప్లాస్టిక్ సేకరించుకొని అవసరం మేరకు క్రొత్త వస్తువులు తయారు చేసుకోవడం , ప్రజల అభివృద్ధికి దోహదపడే విధంగా ఉండే పరిశ్రమల ఏర్పాటు చేయడం లాంటి కొత్త విషయాలను వెలుగులోకి తీసుకొని రావాలని అందుకు కావలసిన స్థల సేకరణ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. జిల్లాలోని పంచాయితీ మరియు రెవెన్యూ అధికారులు రోడ్డు సౌకర్యము మరియు రైల్వే స్టేషన్లకు సమీపంలో దాదాపు 100 ఎకరాల స్థలాలను గుర్తించాలని ,ప్రభుత్వ భూములు , నిరుపయోగంలో ఉన్న భవనాలు , టూరిజం స్థలాలు , మార్కెట్ యార్డ్ స్థలాలు , రైతు బజార్ స్థలాలు , కెనాల్ భూములు గుర్తించాలని అందులో ఆదాయం వచ్చే విధంగా సంస్థలు ఏర్పాటు చేయడానికి కావలసిన మౌలిక సదుపాయాలను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ పబ్లిక్ భాగస్వామ్యం ( పి పి పి ) ద్వారా హొటల్లు , రిక్రియేషన్ సెంటర్ లు , సైన్స్ పార్కులు , కన్వెన్షన్ హాల్ లు , గెస్ట్ హౌస్ లు , కోల్డ్ స్టోరేజ్ లు , గిడ్డంగులు , ఆసుపత్రులు , స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు , ఉద్యోగాలు కల్పించే సంస్థలు , పరిశ్రమలు , జలాశయాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ల ఏర్పాట్లు మొదలగునవి స్థాపించడానికి చర్యలు ప్రాజెక్టు రిపోర్టు రూపంలో పది రోజులలోగా తయారు చేసుకుని రావలసిందిగా ఆదేశించారు. అలాగే పి పి పి మోడ్ లో పాల్గొన్నదల్చిన వారిని కూడా గుర్తించి వారి ద్వారా ప్రపోసల్స్ పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశానికి కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ , పరిశ్రమల శాఖ జి.ఎమ్.జవహర్ బాబు , సిపిఓ భారతి , డిపిఓ భాస్కర్ , మెప్మా పి.డి. శ్రీనివాసులు , డి.ఆర్.డి.ఏ ఏపీడీ నరసమ్మ , ఏ.పి.ఎం.ఐ.పి ఏ పి డి అశోక్ కుమార్ పాల్గొన్నారు. డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , ఆదోని , పత్తికొండ ఆర్డీవోలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజనీర్ ,జెడ్.ఎమ్ , మున్సిపల్ కమిషనర్ లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## దేవాలయాల భూముల పరిరక్షణకు సత్వర చర్యలు చేపట్టాలి

**జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్**

**నంద్యాల, జనవరి 17 :-**

దేవాలయాలకు చెందిన భూములు ఎలాంటి అక్రమాలకు గురికాకుండా సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆర్డీఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో దేవాలయ భూముల పరిరక్షణ అంశంపై జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, బనగానపల్లె/డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, దేవాదాయ శాఖ అధికారి మోహన్, జిల్లా రిజిస్ట్రార్‌తో పాటు దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేవాలయ భూముల పరిరక్షణ బాధ్యత సంబంధిత కార్యనిర్వహణాధికారులపై ఉందన్నారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో దేవాదాయ శాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని దేవాలయాల పేర్లు సక్రమంగా నమోదు చేయించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా దేవాలయ భూములు అక్రమ ఆక్రమణకు గురైనట్లయితే వెంటనే వాటిని గుర్తించి, తదుపరి సమావేశంలో చర్చించి ఆక్రమణదారులను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూముల పేర్లను ఆన్లైన్‌లో మ్యూటేషన్ చేయించే విధంగా సంబంధిత మండల తహశీల్దార్లకు సూచనలు జారీ చేయాలని ఆర్డీఓలను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.డిఐపిఆర్ఓ, నంద్యాల వారి ద్వారా జారీ

## ఉదయం క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఉప కమిషనర్

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




బేతంచర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్ రంగాపురం గ్రామ శివారులలో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి ఆలయ ఉప కమిషనర్ రామాంజనేయులు శనివారం నాడు ఉదయం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజాలను నిర్భయంగా రాస్తూ అవినీతిని వెలికితీస్తూ ప్రజలకు అందిస్తున్న ఉదయం న్యూస్ యాజమాన్యాన్ని ఆయన కొనియాడారు. ప్రజల పక్షాన పత్రికలు ఉన్నప్పుడు మాత్రమే ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# కింగ్‌పిన్ ఆధ్వర్యంలో నడిచిన 'డిజిటల్ అరెస్ట్ సైబర్ మోసం కేసు ఛేదింపు..

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోలీసు సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ, బద్వేల్ అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులో, కింగ్‌పిన్ ఆధ్వర్యంలో నడిచిన, అత్యంత వ్యవస్థీకృత "డిజిటల్ అరెస్టు సైబర్ మోసం గ్యాంగ్‌ను, విస్తృత ఇంటర్–స్టేట్, మ్యూల్ అకౌంట్ నెట్‌వర్క్ మరియు క్రిప్టో కరెన్సీ లాండరింగ్ మౌలిక సదుపాయాలతో సహా విజయవంతంగా ఛేదించడం జరిగింది. ఈ కేసు భారతీయ న్యాయ సంహిత, 2023 లోని సంబంధిత సెక్షన్లు మరియు ఐటి యాక్ట్, 2000 లోని సెక్షన్ 66(ఐ) కింద నమోదు చేయబడింది.

అంబులెన్స్ కూడా కేసు వివరాలు

బద్వేల్ పట్టణానికి చెందిన 70 సంవత్సరాల వయస్సు గల న్యాయవాది పి.వి.ఎన్. ప్రసాద్ ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేయబడింది. సైబర్ నేరగాళ్లు పోలీస్ కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులుగా నటిస్తూ, బాధితుడిని కల్పిత "డిజిటల్ అరెస్టు లో ఉంచి వ్యవస్థీకృతంగా మోసానికి గురి చేశారు.

నకిలీ సుప్రీంకోర్టు పత్రాలు, తప్పుడు క్రిమినల్ కేసుల భయం, అరెస్ట్ నాన్ బెయిలబుల్ వారెంట్ బెదిరింపులతో పాటు నిరంతర డిజిటల్ నిఘా ద్వారా, 08.09.2025 నుండి 04.12.2025 వరకు పిర్యాది నుండి మొత్తం రూ.72,68,039/–లను బలవంతంగా వసూలు చేశారు. మోసం నిర్వహణ విధానం

దర్యాప్తులో ఈ నేరం ఒక ప్రొఫెషనల్ సైబర్ సిండికేట్ ద్వారా క్రింది విధంగా అమలు చేయబడినట్లు తేలింది.

పోలీస్ మరియు కేంద్ర సంస్థలుగా ఉన్నత స్థాయి అనుకరణ

అరెస్ట్, ఎన్‌కౌంటర్ భయాన్ని సృష్టించే మానసిక ఒత్తిడి, వాట్సాప్ వీడియో కాల్స్ ద్వారా నిరంతర నిఘాతో "డిజిటల్ అరెస్టు అమలు, మ్యూల్ బ్యాంక్ అకౌంట్ల ద్వారా నిధుల మార్గదర్శనం,

చివరగా నిధులను క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్‌లు మరియు



వాలెట్లలోకి మార్పిడి చేసి దాచడం.

కింగ్‌పిన్ కేంద్రిత దర్యాప్తు ఫలితాలు:

కడప జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో, కడప సైబర్ క్రైమ్ సెల్ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక బృందాలు కలిసి, సైబర్ ఫోరెన్సిక్స్, బ్యాంకింగ్ ఇంటెలిజెన్స్, టెలికాం విశ్లేషణ ద్వారా ఈ గ్యాంగ్ యొక్క ఆర్థిక వెన్నెముకను పూర్తిగా ఛేదించారు. దీనిలో భాగంగా 14-01-2026వ తేదిన బద్వేల్ పట్టణంలోని హనుమాన్ సర్కిల్, బద్వేల్––కడప ప్రధాన రహదారి వద్ద, నుండి వరకు మొత్తం 9 మంది నిందితులను అరెస్ట్ చేసి, గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచి రిమాండ్ కు పంపడం జరిగింది.

**అరెస్టు చేయబడిన నిందితులు:**

హద్దాద్ కోయ (కేరళ) –– ప్రధాన సమన్వయకర్త, మ్యూల్ అకౌంట్‌ల సమీకరణకర్త, ఇండస్‌ఇండ్ బ్యాంక్ కరెంట్ అకౌంట్ ఆపరేటర్. మోసానికి సంబంధించిన రూ.10,00,000/– మొత్తం స్వీకరించిన నిందితుడు. సహాద్ థైకండియిల్ (కేరళ) –– ప్రధాన "డిజిటల్ అరెస్టు సైబర్ మోసం నిర్వాహకుడు, నెట్‌వర్క్ హ్యాండ్లర్, నకిలీ వ్యక్తిత్వం (ఇంపర్సనేషన్) వ్యూహకర్త. గిబ్సన్ గిల్బర్ట్ (కేరళ) –– కార్పొరేట్ మ్యూల్ అకౌంట్ హోల్డర్ ఇండస్‌ఇండ్ బ్యాంక్). ప్రజిత్ సి.పి (కేరళ) –– మ్యూల్ అకౌంట్ క్యారియర్, అకౌంట్ హోల్డర్లకు మరియు నెట్‌వర్క్ ఆపరేటర్లకు మధ్య లైజన్‌గా వ్యవహరించిన నిందితుడు. షాజిల్ కనాయి (కేరళ) –– మ్యూల్ అకౌంట్‌ల ఏర్పాటు, పత్రాల నిర్వహణ (డాక్యుమెంట్ హ్యాండ్లర్)లో కీలక పాత్ర పోషించిన నిందితుడు. అన్నాపురెడ్డి పోతురాజు (ఆంధ్రప్రదేశ్) –– కరూర్ వైశ్యా బ్యాంక్ మ్యూల్ అకౌంట్ హోల్డర్; రూ.6,00,000/– మొత్తం మళ్లించబడినది. భూపతి ప్రశాంత్ (ఆంధ్రప్రదేశ్) –– బహుళ బ్యాంక్ అకౌంట్‌ల సరఫరాదారు, అంతర్రాష్ట్ర మ్యూల్ అకౌంట్ రిక్రూటర్. మల్లెల్ దినేష్ ఏ దినేష్ (ఆంధ్రప్రదేశ్) –– కరూర్ వైశ్యా బ్యాంక్ మ్యూల్ అకౌంట్ హోల్డర్; రూ.8,72,719/– మొత్తం మళ్లించబడినది. గర్ల సుధీర్ (ఆంధ్రప్రదేశ్) –– మోసాలకు వినియోగించిన మ్యూల్ అకౌంట్‌ల ఆపరేటర్ మరియు సౌకర్యదాత (ఫెసిలిటేటర్).

ముద్దాయిల నుండి స్వాధీనం చేసుకొన్న ప్రాపర్టీ క్రింద పేర్కొన్న నేరారోపణకు సంబంధించిన సామగ్రి, సిండికేట్ యొక్క ఆపరేషనల్ పరికరాలుగా భావించబడుతూ, పంచనామా ప్రక్రియ ద్వారా సీజ్ చేయబడింది: నగదు: రూ.5,50,000/– మొబైల్ పరికరాలు: 14 స్మార్ట్‌ఫోన్లు కీప్యాడ్ ఫోన్లు సిమ్ కార్డులు: అనేక ఎయిర్‌టెల్, జియో సి మ్‌లు డెబిట్ / క్రెడిట్ కార్డులు:

వివిధ బ్యాంకులకు చెందిన 9 కార్డులు

బ్యాంకింగ్ పరికరాలు: చెక్ బుక్స్, ఏటీఎం కార్డులు, నెట్ బ్యాంకింగ్ వివరాలు వాహనం: ఖా–ఖఖఖ–4980 నంబర్ గల హోండా అమేజ్ కారు

బద్వేల్ అర్బన్ పోలీస్ ఒ సైబర్ క్రైమ్ బృందాల ప్రశంసలు: ఈ కేసు విజయవంతమైన ఛేదింపులో కీలక పాత్ర పోషించిన బద్వేల్ అర్బన్ పోలీస్ సిబ్బంది కడప సైబర్ క్రైమ్ యూనిట్ యొక్క అంకితభావాన్ని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ప్రశంసించారు.

**బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్:**

బద్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ –– ఎస్. లింగప్ప, కె. శ్రీనివాస రావు, సి. శివశంకర్ రావు, కె. ఒబులేసు, టి. అంజనేయ ప్రసాద్ (డ్రైవర్)

సైబర్ క్రైమ్ యూనిట్ –– కడప:

సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ –– ఎ. మధు మల్లేశ్వర రెడ్డి, సైబర్ క్రైమ్ సబ్–ఇన్స్పెక్టర్ –– నారాయణ, సుబ్బరాయుడు, నాగేంద్ర ప్రసాద్, తాజుద్దీన్, . అరుణ్ కుమార్

వీరి అసాధారణ సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# డాక్టర్ మాధవరెడ్డి గారి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించిన

**ఉదయం న్యూస్ వనపర్తి**



డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుఉస్మానియా హాస్పటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి 77 వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో జయన్న తిరుమలాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ మా అన్న మాధవ రెడ్డి అతి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి చదివి డాక్టర్ అయి పేద ప్రజలకు సేవ చేశారని తెలిపారు. వనపర్తి పట్టణంలో ప్రతి ఆదివారం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేవారు అని తెలిపారు. వనపర్తి పట్టణంలో గత సంవత్సరం మార్చి 2వ తేదీన జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు జిల్లెల మాధవ రెడ్డి పేరును ఖరారు చేయడం మాధవరెడ్డి సేవలకు దక్కిన గౌరవం అని తెలిపారు. వైద్య పరంగా మాధవ రెడ్డి వనపర్తి కి చేసిన సేవలు మరువలేనివి అని దానికి గుర్తుగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్, రాష్ట్ర మైనారిటీ నాయకులు కమర్ మియా, అక్తర్, వనపర్తి జిల్లామైనారిటీ అధ్యక్షులు సమద్ మియా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి అధ్యక్షులు నాగార్జునవనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ చీూఖ× అధ్యక్షుడు రోహిత్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు , జయన్న తిరుమలాపురం గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఛలో పాలమూర్

**ఉదయం న్యూస్ వనపర్తి**



చుక్క రాజు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో బహిరంగ సభకు భారీగా, బయలు దేరిన వనపర్తి మున్సిపాలిటీ 1వ వార్డు కాంగ్రెస్ శ్రేణులు మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశంలో భాగంగా నేడు పాలమూరు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారువనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి ఆదేశాల మేరకు సభకు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు, 1వ వార్డు కాంగ్రెస్ పార్టీ.... వనపర్తి

# ఒక్క ఛాన్స్ ప్లీజ్..!

## మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా:

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

అత్యధిక కార్పొరేషన్లు మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి. బీఆర్ఎస్ కు ఓటేస్తే..గెలిచిన వాళ్లంతా మళ్లీ కాంగ్రెస్ గూటికే వెళతారు. కరీంనగర్, నిజామాబాద్, భైంసా, నిర్మల్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మజ్లిస్ దోస్తీ: బీజేపీ గెలిచే చోట ఓట్లను తారుమారు చేసి మజ్లిస్ కు అధిక సీట్లు వచ్చేలా డీలిమిటేషన్ పేరుతో కుట్ర చేసిన కాంగ్రెస్‌కాంగ్రెస్, మజ్లిస్, బీఆర్ఎస్ కుట్రలను చిత్తు చేస్తాం. మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పైసలను నమ్ముకుని గెలవాలనుకుంటున్నాయిబీజేపీ ప్రజలను నమ్ముకుని ఎన్నికల్లోకి వెళుతోంది. అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వం.. ఈ 3 అంశాలే బీజేపీ ఎన్నికల ఎజెండా. ఇక నుండి పోలింగ్ జరిగే వరకు ఒక్కో ఇంటికి 6 సార్లు వెళ్లండి. వార్డుల వారీగా సమస్యలున్న చోటకే వెళ్లి భరోసా ఇవ్వండిరాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఒప్పించి కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ?ప్తి చేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతోనే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా కూడా పట్టణ స్థానిక సంస్థల్లో ఖర్చు



చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి, అని సవాల్ విసిరారు. సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం'లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

కాంగ్రెస్ పార్టీ 'జై శ్రీరాం' అంటే కూడా భయపడుతోంది. జై శ్రీరాం బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు. చెక్ చేసుకోవాలని ఎంపీ అరవింద్ అంటే గాంధీ భవన్ లో బీజేపీ సభ్యత్వాలపై ఆరా తీస్తున్నారట. ప్రజలంతా బీజేపీ కార్యకర్తలు, నాయకులను చూడగానే 'జై శ్రీరాం' అని అంటున్నారు. శ్రీరాం వారసులు బీజేపీ వాళ్లేనని జనమే గుర్తించారు.

ఫిబ్రవరి 15లోపు ఎన్నికలు జరిగే అవకాశముంది. ఈనెల 28లోపు షెడ్యూల్ వెలువడే అవకాశముందని చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లక్కీ హ్యాండ్. రాష్ట్రమంతా బీజేపీకి మంచి వాతావరణం ఉంది. గతంకంటే అధిక పంచాయతీ స్థానాలను గెలుచుకున్నాం. అర్బన్ లో బీజేపీకి పూర్తి అనుకూలంగా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటాం. ఆయన ఆధ్వర్యంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామేమో.

క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ కాంగ్రెస్ లోకి వెళతారు. ఆ పార్టీ నుండి పోటీ చేయడానికి ఆసక్తి కూడా చూపడం లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉండబోతుంది.

కరీంనగర్, నిజామాబాద్, భైంసా, నిర్మల్ వంటి ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుందనే సర్వేలు చెబుతున్నాయి. కానీ డీలిమిటేషన్ పేరుతో ఓట్లను తారుమారు చేసి ఎంఐఎంకు ఎక్కువ సీట్లు వచ్చేలా కాంగ్రెస్ కుట్ర చేసింది. మజ్లిస్ పార్టీలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం కాంగ్రెస్ తో, ఇంకో వర్గం బీఆర్ఎస్ తో కలిసి పనిచేస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ కు 10, 12 సీట్లు వచ్చినా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ సహకారంతో మేయర్ సీటును కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. అదే సమయంలో ఆ పార్టీలకు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి.

మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వ అంశాలే బీజేపీ ప్రధాన ఎజెండా. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2014కు ముందు, ఆ తరువాత జరిగిన అభివృద్ధి గురించి బేరీజు వేయాలని ప్రజలను కోరదాం. మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులవల్లే. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, అమ్రుత్ పథకాల పేరుతో వేల కోట్ల నిధులిస్తోంది. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరదాం. అప్పుడు ప్రజల్లో బీజేపీకి ఎందుకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరుగుతుంది. బీజేపీని అత్యధిక మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను అప్పగిస్తే... కిషన్ రెడ్డి, రామచంద్రరావు, నేను ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసి ఒప్పించి ఆయా మున్సిపాలిటీలకు అధిక నిధులు తెస్తాం. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి పేరుతో బీజేపీ ప్రజల్లోకి వెళుతుంటే... మజ్లిస్ తో కలిసి కాంగ్రెస్, బీఆర్ఎస్ మతం పేరుతో ఎన్నికల్లో వెళ్లాలని చూస్తున్నాయి.

# సింగరాయ జాతర ఏర్పాట్లను పరిశీలించిన: హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నేడు కోహెడ మండలంలోని కూరెళ్ళ తంగళ్ళపల్లి బస్వాపూర్ గ్రామాల శివారులో, గల శ్రీ ప్రతాపరుద్ర సింగరాయ జాతర కోసం వచ్చే ప్రజలకు, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేయాలని ఆర్డిఓ రామ్మూర్తి సంబంధిత శాఖల అధికారులను, మరియు ఆయా గ్రామాల సర్పంచులను కోరారు. ఆర్డిఓ వెంట స్థానిక తహసీల్దార్ చెంద్రశేఖర్, ఎంపీడీఓ కిష్టయ్య, మండల రెవెన్యూ పరిశీలకులు సురేందర్, ఎల్లయ్య మరియు రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి లు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, హుస్నాబాద్, గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మరియు చెర్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ ఐడీఓసీ, సిద్దిపేటలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధ్యక్షతన జిల్లాలోని ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి మున్సిపాలిటీలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వేషన్ కల్పించినట్లు తెలిపారు. మహిళా రిజర్వేషన్‌లను డ్రా పద్ధతిలో ఆయా పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని ఆమె కోరారుఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హోరా హోరీగా రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు

**మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా బండలాగుడు పోటీలు నిర్వహణ.**

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన తుగ్గలి నాగేంద్ర,బత్తిన వెంకట రాముడు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామం నందు మౌలాలి స్వామి ఉరుసును గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మౌలాలి స్వామి ఉరుసు సందర్భంగా ఉప్పర్లపల్లి గ్రామం నందు శనివారం రోజున రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ బండలాగుడు పోటీలను ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు లు ఘనంగా ప్రారంభించారు. శనివారం రోజున ప్రారంభమైన బండలాగుడు పోటీలలో దాదాపు 20 కాడేలు పాల్గొనినట్లు నిర్వాహకులు తెలియజేశారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 50,000 రాముల బ్రదర్స్, రెండవ బహుమతి 40000 షేక్ మౌలాలి బ్రదర్స్, మూడవ బహుమతి 20000 లక్ష్మీ నాయక్, నాలుగవ బహుమతి 10000 దేవేంద్ర, ఐదవ బహుమతి 5000 లక్ష్మీ దేవమ్మ లు నగదు బహుమతులను విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్, అప్పా చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, నీలా ప్రసాద్, నీలా మనోహర్, కేశవరెడ్డి, ఎర్రగుడి వెంకటస్వామి, విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి, సుంకప్ప, ఈశ్వరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వనాథ్, పోస్ట్ వెంకటేష్, కంబగిరి, రాము నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని మౌలాలి స్వామి ఆశీర్వాదాలు పొంది దూలపు పోటీలను ఘనంగా నిర్వహించారు. ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బాల సదన్ బాలికలను దత్తత ఇచ్చిన: కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



కరీంనగర్ బాల సదనం నుండి ఇద్దరి పిల్లలను 9సం.లు మరియు 12సం.లు, హైదరాబాద్ కు చెందిన దంపతులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా శనివారం దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.ఓ దుర్దాన పర్వీన్, సి.డబ్ల్యు.సి చైర్ పర్సన్ దనలక్ష్మి, శిశు గృహ మేనేజర్ ఇంచార్జీ, తేజస్వి, రాజ్ కుమార్, బాలసదనం–సూపరింటెండెంట్ సంతోషీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జేసీగా భాధ్యతలు స్వీకరించిన డా. నిధి మీనా

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



వైఎస్ఆర్ కడప జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా డా. నిధి మీనా శనివారం ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు..జిల్లా సచివాలయం లోని జేసీ ఛాంబర్ నందు ముందుగా పురోహితుల ఆశీర్వచనాలు స్వీకరించిన అనంతరం ఉదయం 10.45 గంటలకు డా. నిధి మీనా జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా మాట్లాడుతూ... 2019 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారిణి అని, తన సొంత రాష్ట్రం రాజస్థాన్ అన్నారు. డిల్లీ యూనివర్శిటీలో ఎంబీబీఎస్ (వైద్య శాస్త్రం) పూర్తి చేయడం జరిగిందన్నారు. గతంలో తెనాలి సబ్ కలెక్టర్ గా, వయోజన విద్య డైరెక్టర్ గా, ఎన్టీఆర్ జిల్లా జేసీగా విధులు నిర్వహించానన్నారు. కొంతకాలం మాతృత్వపు సెలవులో వెళ్లి తిరిగి ప్రస్తుతం వైఎస్ఆర్ కడప జిల్లా జేసిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. శనివారం నుంచి ప్రభుత్వం తనకు అప్పజెప్పిన విధులను, బాధ్యతలను 100% పూర్తి చేసేలా పనిచేస్తూ రెవెన్యూ సమస్యల నిలిపేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి గారి ఆదేశానుసారం ప్రజాప్రతినిధులు,అధికారుల సహకారంతో అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయి లో ఎలాంటి సమస్యలు వున్నా ప్రజా ప్రతినిధులు వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే.. జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.జిల్లా లో ప్రాధాన్యమైన ప్రతి అవసరాన్ని తీర్చేందుకు తనవంతు విధిగా కృషి చేస్తామన్నారు.రెవెన్యూ, రీ సర్వే పనులు,భూ సమస్యలు, పౌర సరఫరాలు,భూ సేకరణ మొదలైన ప్రధాన అంశాలతో పాటు.. అన్ని శాఖలను పటిష్టం చేస్తూ వాటి ఫలాలను లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో తాను చేపట్టిన విధులన్నింటినీ 100% సమర్థవంతంగా

పూర్తి చేయగలిగానని.. తన మీద నమ్మకంతో తనను ఇక్కడ జేసిగా నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ..

వైఎస్ఆర్ కడప జిల్లా లో 100% సమర్థవంతంగా పనిచేస్తానని, జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఆమె తెలిపారు. కాగా జేసీ నిధి మీనా గారు.. కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సతీమణి కావడం విశేషం.అంతకుముందు నూతన జాయింట్ కలెక్టర్ కు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్,కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్ అన్ని సెక్షన్ల పర్యవేక్షకులు ఘన స్వాగతం పలికి ఛాంబర్ కు తీసుకెళ్లారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన జేసికి డీఐపిఆర్వో పద్మజ తదితరులు పూల మొక్కలు అందించి శుభాకాంక్షలను తెలియచేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణం స్థానిక 2 వార్డు నందు రజక వీధిలో నరేష్ గారి లాండ్రి బట్టల వాషింగ్ ఇంటిలో కరెంటు సర్క్యూట్ వల్ల నిన్న రాత్రి 9 గంటలకు అగ్ని ప్రమాదం జరిగింది పెద్ద ఎత్తున యువకులు వచ్చి సాయం చేశారు ఫైర్ స్టేషన్ సిబ్బంది కూడా రావడం జరిగింది గ్యాస్ సిలిండర్ ఇంటిలో నుంచి యువకులు బయటికి తీసినందుకు ప్రాణాపాయం తప్పింది ఇది తెలిసిన గౌరవ వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సంఘటన జరిగిన ఇంటిని సందర్శించారు రెవిన్యూ అధికారులు మధు గారు ని పిలిపించి పంచ నామ చూపించారు నాలుగు లక్షల పైగా ఆస్తి నష్టం విలువైన బట్టలు వాషింగ్ మిషన్లు రేకుల షెడ్ల దగ్ధం అయినాయి గౌరవ ఎమ్మెల్యే గారు సహాయం చేసిన యువకులను అభినందించారు వారి కుటుంబాన్ని ఆదుకుంటామని జరిగిన నష్టాన్ని ప్రభుత్వం నుండి సహాయం చేస్తామని తెలిపారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి కృష్ణ కాంగ్రెస్ నాయకులు శ్రీను అంజి రాకి హరీష్ చిన్న మారం బాలు కృష్ణయ్య శంకర్ రజక సంఘం అధ్యక్షులు కరాటి శేఖర్ మాజీ అధ్యక్షులు బాలస్వామి రజక సంఘం సభ్యులు ఉన్నారు

# కేటీఆర్ క్రెడిట్ గేమ్స్-90 శాతం

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల క్రెడిట్ కోసం కేటీఆర్ గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కేటీఆర్ వాదన ప్రకారం, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిబ్బన్ కట్ చేస్తున్న ప్రాజెక్టుల్లో 90 శాతం గత బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే సాధ్యమయ్యాయి. చనాకా, కొరాటా ప్రాజెక్టు నుంచి హైదరాబాద్‌లోని ఫ్లైఓవర్ల వరకు, అలాగే ఇటీవల భర్తీ చేసిన ఉద్యోగాల నోటిఫికేషన్ల వరకు అన్నీ కేసీఆర్ హయాంలోనే పురుడు పోసుకున్నవని, కేవలం కలిసొచ్చిన కాలం వల్ల రేవంత్ రెడ్డికి ఆ అడ్వాంటేజ్ దక్కుతోందని కేటీఆర్ చెబుతున్నారు.సాధారణంగా ఏ ప్రభుత్వాని ఐనా ఐదేళ్ల కాలం అనేది ప్రాజెక్టుల రూపకల్పన, నిధుల సమీకరణ, నిర్మాణానికి సరిపోతుంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో అనేక భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, నిర్మాణ పనులను దాదాపు తుది దశకు తీసుకువచ్చింది. అయితే, ప్రజాస్వామ్యంలో అధికారం మారినప్పుడు, గత ప్రభుత్వ పనులను పూర్తి చేసి ప్రారంభించడం ప్రస్తుత ప్రభుత్వ బాధ్యత,హక్కు కూడా. కానీ, ఇక్కడ కేటీఆర్ ఆవేదన అంతా తమ పదేళ్ల కష్టాన్ని ప్రజలు మర్చిపోతారేమోనన్న ఆరాటం చుట్టూ తిరుగుతోంది. అందుకే ఆయన ప్రతి సందర్భంలోనూ ఇది మా విజయం అని ప్రచారం చేసుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు.రాజకీయాల్లో ప్రారంభించిన వాళ్లదే క్రెడిట్ అనే ఒక అలిఖిత సూత్రం ఉంటుంది. శంకుస్థాపన చేసిన వారు ఎంత కష్టపడినా, ఆ ఫలాలు ప్రజలకు చేరే సమయంలో అధికారంలో ఉన్నవారే ఆ ఘనతను సొంతం చేసుకుంటారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గతంలో ఆగిపోయిన పనులను వేగవంతం చేసి, తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ఇది కేటీఆర్‌కు మింగుడు పడటం లేదు. తమ హయాంలో పడిన పురిటి నొప్పులు, చేసిన వ్యూహరచనలను ప్రస్తుత ప్రభుత్వం హైజాక్ చేస్తోందనేది ఆయన బాధ..

ప్రాజెక్టును ఎవరు ప్లాన్ చేశారు. ఎవరు నిధులు ఇచ్చారు, ఎవరు పూర్తి చేశారు అనే సాంకేతిక అంశాల కంటే, తమకు ఆ సౌకర్యం ఎవరి హయాంలో అందుబాటులోకి వచ్చిందనే దానికే ఓటర్లు ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉంది. అందుకే ఏదైనా ప్రాజెక్టులు చేపడితే ఎన్నికలకు ముందే పూర్తి చేసి ప్రారంభించేయాలన్న సూత్రాన్ని అధికార పార్టీలు పాటించాలి.

# బద్వేల్ టిడిపిలో కోల్డ్ వార్

**ఆ నేతల మధ్య మండుతున్న పచ్చగడ్డి**

**ఐవిఆర్ఎస్ కాల్ తో మొదలైన గ్యాప్**

**కలవరం రేపుతున్న రాజకీయ క్రీడ**

**ఎన్నికల వాతావరణం తలపిస్తున్న బద్వేల్ పాలిటిక్స్**

**సంక్రాంతి వేడుకలకు వెళుతున్న డి సి సి జి బి చైర్మన్ ను అడ్డుకున్న పోలీసులు**

**ఖండించి అడ్డు నిలబడిన శ్రేణులు**

**కడప జిల్లాలో కలకలం రేపిన ఘటన**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఒకనాటి టిడిపీ కంచుకోటగా పేరొందిన బద్వేల్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పార్టీలో అంతర్గత విభేదాలు బహిర్గతమవుతూ నేతల మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితీష్‌రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మధ్య కొనసాగుతున్న కోల్డ్‌వార్ తాజాగా జరిగిన ఘటనతో తెరపైకి వచ్చింది.

ఇద్దరూ ఒకప్పుడు అన్యోన్యంగా పార్టీ కార్యక్రమాలను నడుపుతూ ముందుకు తీసుకెళ్లారు. ప్రతి కార్యక్రమంలో కలిసే పాల్గొన్న ఈ నేతలు ఇప్పుడు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడమే చర్చకు దారి తీసింది. ఐవీఆర్ఎస్ కాల్ వ్యవహారంతో మొదలైన విభేదాలు క్రమ క్రమంగా వేడెక్కి రాజకీయ చిచ్చుగా మారాయన్న ప్రచారం ఊపందుకుంది.

గురువారం కలసపాడు మండలం కలసపాడులో 'మన ఊరు--మన సంక్రాంతి' కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీబీ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని గ్రామస్తులు ముందుగానే ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు ఆయన కార్యక్రమానికి బయలుదేరగా మార్గమధ్యలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. కలసపాడు మార్గంలో ఎస్ఐ సూర్యనారాయణ రెడ్డిని సంక్రాంతి వేడుకలకు వెళ్ళరాదని అడ్డుకున్నారు. కార్యక్రమానికి వెళ్తే గొడవలు జరుగుతాయని, ఎట్టి పరిస్థితుల్లో అక్కడికి వెళ్లవద్దని సూచించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు వెళ్తున్నానని, అధికార పార్టీ నేతగా ఎలాంటి సమస్య ఉండదని చెప్పినా ఎస్ఐ వినలేదు. 'ఆర్డర్స్ ఉన్నాయి' అంటూ స్పష్టతలేని సమాధానాలు ఇవ్వడం తీవ్ర అసంతృప్తికి దారి తీసింది.

తమ నాయకుడిని పోలీసులు అడ్డుకున్నారనే సమాచారంతో టిడిపీ శ్రేణులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఆశ్చర్యకరంగా వైసీపీ నేతలు కొందరు డీసీసీబీ ఛైర్మన్‌ను ఆహ్వానించామని, అడ్డుకోవడం సరికాదని పోలీసులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సూర్యనారాయణ రెడ్డి అక్కడే భీష్మించుకుని కూర్చొని ఎవరి ఆర్డర్స్ ఉన్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు. సరైన సమాధానం రాకపోవడంతో సీఐ, డీఎస్పీ, ఎస్పీలను ఫోన్‌లో సంప్రదించారు. చివరకు సంఘటనా స్థలానికి వచ్చిన సీఐ ఎలాంటి సమస్య లేదని నిర్ధారించి సూర్యనారాయణ రెడ్డిని కార్యక్రమానికి పంపించారు.

కలసపాడులో 'మన ఊరు--మన సంక్రాంతి' కార్యక్రమం గ్రామస్తుల అంచనాలకు మించి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డీసీసీబీ ఛైర్మన్ నిర్వాహకులకు రూ.40,116 బహుమతి అందజేశారు. బండలాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న 10 మందికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించి తన ద్రాతృత్వం చాటుకున్నారు.

ఎస్ఐ వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టిడిపీలోని మరో వర్గమే ఇలా చేయించిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సౌమ్యుడిగా పేరున్న సూర్యనారాయణ రెడ్డిని అడ్డుకోవడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనతో టిడిపీ శ్రేణుల్లోనూ, వైసీపీలోని అసంతృప్త వర్గాల్లోనూ చర్చ మొదలైంది. డీసీసీబీ ఛైర్మన్ను అడ్డుకోవడం పట్ల జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. బద్వేలులో ప్రత్యామ్నాయ నేతగా సూర్యనారాయణ రెడ్డి ఎదగడాన్ని జీర్ణించుకోలేకనే పలువురు ఇలాంటివి చేస్తున్నారంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.

# నియోజకవర్గానికి ఒకటి చొప్పున మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లు: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



నియోజకవర్గానికి ఒకటి చొప్పున మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్లు రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ సిటిజన్ల కోసం ప్రాణం,అనే కొత్త పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా వృద్ధులకు వినోదం, ఆహ్లాదంతో పాటు వైద్యం, ఆటలు, పుస్తకాలు, ఉచిత ఆహారం కూడా అందించబడుతుంది. ఈ సెంటర్లు ఆదివారం, ప్రభుత్వ సెలవు దినాలు మినహా అన్ని రోజుల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు తెరిచి ఉంటాయి. వారానికి ఒకసారి ఉచిత వైద్య పరీక్షలు, మందులు అందిస్తారు. ప్రస్తుతం జిల్లాకు ఒకటి చొప్పున 39 సెంటర్లు, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, రంగారెడ్డి, హన్మకొండ జిల్లాల్లో రెండేసి చొప్పున ఏర్పాటు చేస్తున్నారు.

# పశు సంపదను పూజించే సాంప్రదాయమే కనుమ

**రాయచోటి, జనవరి 17: (ఉదయం ప్రతినిధి)**



పశుసంపదను పూజించే సాంప్రదాయమే పవిత్రమైన కనుమ పండుగని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మౌర్య రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాయచోటి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో వేసిన చిట్కా కుప్పలను సందర్శించి జ్యోతులను వెలిగించారు. చిట్టాకుప్పల దగ్గరికి తరలివచ్చిన ప్రజలను సంస్కృతి సంప్రదాయాల పై చర్చించారు. ఈ సందర్భంగా మౌర్య రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చుట్టాకుప్పల వద్దకు పశువులు పెద్ద సంఖ్యలో లేకపోయినా చిటకుప్పలను చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడం సంతోషదాయకమని చెప్పారు.రాయచోటి పట్టణం పాతరాయచోటి నందు టిడిపి నేత పదిలం శివ ఏర్పాటు చేసిన కనుమ సంబరాల కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టీడీపీ యువనాయకులు మౌర్యా రెడ్డి పాల్గొన్నారు.పశువులు మనకు అసలైన సంపదని,పశువులకు,అన్నదాతలకు విడదీయరాని అనుబంధం ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు మౌర్యా రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం రోజు సాయంత్రం రాయచోటి పట్టణం పాతరాయచోటి నందు టిడిపి నేత పదిలం శివ ఆహ్వానం మేరకు సంక్రాంతి పండుగ కనుమ సంబరాల కార్యక్రమంలో స్థానిక టిడిపి నేతలతో కలిసి మౌర్యా రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పుష్పాలంకరణతో గావించిన ఎద్దులబండి ఊరేగింపు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు తేవాలని,రాయచోటి నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని ఆకాక్షించారు.పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పదిలం శివను ఆయన అభినందించారు.శనివారం చిన్నమండెం మండలం,కలిబండ గ్రామం,మురుగువాండ్లపల్లెకు చెందిన కనకంటి శివారెడ్డి కుమారుడు కనకంటి చిన్నపరెడ్డి అకాల మరణం చెందడం పట్ల రాష్ట్ర రవాణా, క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మౌర్యా రెడ్డి గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

శనివారం బాధితుని స్వగృహానికి చేరుకున్న మౌర్యా రెడ్డి గారు, చిన్నప రెడ్డి భౌతికకాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం శోకసంద్రంలో ఉన్న మృతుని తండ్రి శివారెడ్డిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువకుడైన చిన్నప రెడ్డి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండల అధ్యక్షులు మూగి రెడ్డప్ప, ముఖ్య నాయకులు పెద్దిరెడ్డి, మరియు పలువురు పార్టీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వీరందరూ మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని .అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మదనపల్లి రోడ్డు నందు ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనుమ పండుగను పురస్కరించుకొని శ్రీ శ్రీ కూటాలమ్మ తల్లికి టిడిపి నాయకులు అరమాటి నారాయణరెడ్డి చిట్లా కుప్ప దగ్గరకి ఏర్పాటుచేసిన చాందిని బండికి పూజలు చేసి టెంకాయ కొట్టి ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మేనల్లుడు మిన్నం రెడ్డి. మౌర్యా రెడ్డి.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు





సుప్రీం కోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

బీఆర్ఎస్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున ప్రక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరపు న్యాయవాది విజ్ఞప్తి చేశారు.గత ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది. ఆ

# లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**ఉదయం న్యూస్ వనపర్తి**



వనపర్తి పట్టణం, వనపర్తి మండలం, పెబ్బేరు పట్టణం, పెబ్బేరు మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు శనివారం చెక్కులను పంపిణీ చేశారుశనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వనపర్తి మండలం మరియు పట్టణానికి సంబంధించి 36 మంది లబ్ధిదారులకు పెబ్బేరు పట్టణం మరియు మండలం లబ్ధిదారులకు మంజూరైన 36 చెక్కులను మొత్తం 72 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారుముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు గాని, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులకు గాని పైరవీ కారులను నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే సూచించారు

కార్యక్రమంలో

పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదుని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి వనపర్తి మండలం మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# రూ.6 లక్షలలోపే కొత్త కారు..



మీరు నూతన సంవత్సరంలో బడ్జెట్ ధరలో మంచి కారు కొనుగోలు చేయాలను భావిస్తున్నారా? అయితే, మీకో మంచి ఆఫర్ అందుబాటులో ఉంది. కేవలం రూ.6 లక్ష లోపే కొత్త కారు కొనుగోలు చేయచ్చు. కంపెనీ ఇయర్ ఎండ్ ఆఫర్ కింద రూ.65 వేల వరకు డిస్కౌంట్ అందిస్తోంది. మరెందుకు ఆలస్యం ఇప్పుడే బుక్ చేసుకోండి..

మరి కొన్ని రోజుల్లో 2024 ప్రారంభం కానుంది. ఈ క్రమంలో కస్టమర్లను ఆకర్శించేందుకు కార్ల తయారీ కంపెనీలు ఇయర్ ఎండ్ ఆఫర్లు తీసుకొస్తున్నాయి. తమ వాహనాలపై భారీ తగ్గింపు ఇస్తూ స్టాక్‌ను ఖాళీ చేస్తున్నాయి. దేశీయ అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ సైతం కొన్ని మోడళ్లపై డిస్కౌంట్ ఆఫర్లు అందిస్తోంది. కంపెనీ తన హ్యాచ్‌బ్యాక్ మోడల్ ఇగ్నిస్‌పై భారీగా డిస్కౌంట్ ఇస్తోంది. కస్టమర్‌లు ఈ ఆఫర్‌ను ఎక్స్ఛేంజ్ బోనస్, క్యాష్ డిస్కౌంట్, కార్పొరేట్ డిస్కౌంట్ రూపంలో పొందవచ్చు. నూతన ఏడాదికి బడ్జెట్ ధరలో కారు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ఇది మంచి అవకాశంగా చెప్పుకోవచ్చు.

మారుతీ ఇగ్నిస్ కారుపై రూ.65,000 వరకు తగ్గింపు లభిస్తోంది. అందులో రూ.40,000 వరకు క్యాష్ డిస్కౌంట్ ఉండగా.. రూ.15,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.10,000 వరకు కార్పొరేట్ బోనస్ లభిస్తుంది. ఈ ప్రయోజనాలు డిసెంబర్ 31, 2023 వరకు చెల్లుబాటులో ఉంటాయి. అయితే డీలర్‌షిప్ ప్రాంతం, కారు రంగు, వేరియంట్, స్టాక్ లభ్యత, ఇతర అంశాలను బట్టి ఆఫర్లు మారే అవకాశం ఉంటుంది. మీ సమీప అధీకృత మారుతి సుజుకీ డీలర్‌షిప్‌ను సంప్రదించి ఆఫర్ వివరాలు తెలుసుకోవడం మంచింది. ఇగ్నిస్ దాని ఇంజిన్ గరిష్ఠంగా 83 %శక్తినీ, 113 గరిష్ఠ టార్క్‌ను ఉత్పత్తి చేయగలదు. ఈ కారులో 5- స్పీడ్ మ్యాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ ఉంది. ఇగ్నిస్ ప్రీమియం, అప్‌డేట్ చేసిన ఇంటీరియర్‌ను కలిగివుంది. ఈ కారులో ఐదుగురు సులభంగా కూర్చోవచ్చు. స్మార్ట్ ప్లే స్టూడియో ఫీచర్‌తో కూడిన 7-అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంది. కాల్స్, మ్యూజిక్, నావిగేషన్ వంటి సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ కూడా కారులో ఉంది. ఈ కారులో కంపెనీ నెక్సా సేఫ్టీ షీల్డ్‌ను అందించింది. ఇగ్నిస్‌కు డ్యూయల్ ఫ్రంట్ ఎయిర్‌బ్యాగ్‌లు, తో కూడిన , వెనుక డోర్ చైల్డ్ లాక్, వెనుక పార్కింగ్ కెమెరా, చైల్డ్ సీట్ లాక్ యాంకర్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి.

రూ.5.84 లక్షలే..

మారుతీ సుజుకీ తన నెక్సా ప్రీమియం డీలర్‌షిప్ ద్వారా ఇగ్నిస్‌ను విక్రయిస్తోంది. దీని ధర రూ. 5.84 లక్షలు (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతోంది. ఆపైన రూ.65 వేల వరకు డిస్కౌంట్ పొందే అవకాశం ఉంది. ఈ కారు టాప్ మోడల్ రూ.8.16 లక్షల (ఎక్స్-షోరూమ్) వరకు ఉంటుంది. భారతీయ మార్కెట్లో ఇది టాటా టియాగో, హ్యుందాయ్ ఐ10, టాటా పంచ్‌లకు పోటీగా ఉందని చెప్పవచ్చు.

# రైల్వే నుంచి రూ.1374 కోట్ల ఆర్డర్..




రైల్వే శాఖ నుంచి రూ.1,374 కోట్ల భారీ ఆర్డర్ అందుకున్న క్రమంలో ఓ ఇంజినీరింగ్ కంపెనీ స్టాక్ దూసుకెళ్తోంది. గురువారం ట్రేడింగ్‌లో 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇవాళ సైతం జోష్‌లో కొనసాగుతోంది. గత 2 ఏళ్ల కాలంలో చూస్తే ఏకంగా 511 శాతం లాభాలు అందించింది. ఆ స్టాక్ గురించి ఇప్పుడే తెలుసుకోండి మరి. ఇంజినీరింగ్ సెక్టార్‌కు చెందిన మల్టీ బ్యాగర్ స్టాక్ టెక్స్ మాకో రైల్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ అదరగొడుతోంది. ఈ కంపెనీ డిసెంబర్ 20న రైల్వే శాఖ నుంచి రూ. 1,347 కోట్లు భారీ ఆర్డర్ సొంతం చేసుకుంది. ఈ క్రమంలో ఆ కంపెనీ షేర్లు దూసుకెళ్తున్నాయి. గురువారం ట్రేడింగ్‌లో 5 శాతానికిపైగా పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇవాళ శుక్రవారం డిసెంబర్ 22 రోజు ట్రేడింగ్ లోనూ మంచి జోష్‌లో కొనసాగుతోంది. ప్రస్తుతం రూ. 172.85 వద్ద కొనసాగుతోంది. ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందిస్తున్న ఈ స్టాక్ గురించి తెలుసుకుందాం. 2023, డిసెంబర్ 20 నాటి కంపెనీ బీఎస్ఈ ఫైలింగ్ ప్రకారం.. రైల్వే బోర్డు 3400 %దీూశచీూ% వ్యాగన్‌ల తయారీ సరఫరా కోసం కంపెనీకి ఆర్డర్ ఇచ్చింది. వీటిలో 1133 వ్యాగన్‌లలో మొదటి విడత 2024, డిసెంబర్ 31 నాటికి అందించాలి. రెండో విడతలో 2025, జూన్ 30 నాటికి 1133 వ్యాగన్‌లు అందించాలి. 2025, డిసెంబర్ 31 నాటికి 3వ విడత 1134 వ్యాగన్‌లు అందించాలి. . ఈ ఆర్డర్ విలువ సుమారు రూ. 1374.41 కోట్లు అని కంపెనీ తెలిపింది. 2023 సెప్టెంబర్ తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 70 శాతం వృద్ధి చెంది రూ. 20 కోట్లుగా నమోదు చేసింది.

కంపెనీ ఆదాయం 64 శాతం పెరిగి రూ. 805 కోట్లకు పెరిగింది. 2023 సెప్టెంబర్ తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఏకీకృత నికర లాభం 70 శాతం వృద్ధి చెంది రూ. 20 కోట్లకు చేరుకుంది. కంపెనీ ఏకీకృత మొత్తం ఆదాయం 64 శాతం పెరిగి రూ. 805 కోట్లకు పెరిగింది. సెగ్మెంట్ నుంచి దాని స్థూల ఆదాయం 3 రెట్లు పెరిగి రూ. 616 కోట్లకు చేరుకుంది. ఇది క్రితం సంవత్సరం రూ. 192 కోట్లుగా ఉంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 188.95 గా ఉంది. 52 వారాల కనిష్ట ధర రూ. 40.49 గా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6,574.25 కోట్లుగా ఉంది. ఈ సంవత్సరం ఇప్పటి వరకు చూసుకంటే ఈ కంపెనీ షేర్లు 196 శాతం లాభపడ్డాయి. గత ఒక సంవత్సరంలో 209 శాతం పెరిగాయి. గత రెండు సంవత్సరాలలో 511 శాతం లాభపడ్డాయి. గత మూడు సంవత్సరాలలో 550 శాతం పెరిగింది. రెండేళ్ల క్రితం ఇందులో రూ.1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు వాటి విలువ రూ.6 లక్షల పైన ఉంటుంది. అదే మూడేళ్ల క్రితం కొనుగోలు చేసినట్లయితే ఇప్పుడు రూ.6.50 లక్షల పైన విలువ ఉంటుంది.

# తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర..

క్రిస్మస్ వేళ కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించినట్లు ప్రకటించాయి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ. తగ్గించిన కొత్త రేట్లు డిసెంబర్ 22 నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపాయి. క్రిస్మస్ వేడుకలకు ప్రజలు సిద్ధమవుతున్న క్రమంలో కేంద్ర సర్కార్ శుభవార్త చెప్పింది. 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. నూతన సంవత్సరం, క్రిస్మస్ వేడుకల సందర్భంగా నాలుగు మెట్రో నగరాల్లో19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు శుక్రవారం ప్రకటించా యి. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై నగరాల్లో ఒక్కో సిలిండర్ పై రూ.39.50 తగ్గిస్తున్నట్లు వెల్లడించాయి. తగ్గించిన కొత్త రేట్లు ఈ రోజు అంటే 2023, డిసెంబర్ 22 నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపాయి. ధరలు తగ్గిన తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 1757.50కి దిగివచ్చింది. అయితే, 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ ధరలు తగ్గించినప్పటికీ డొమెస్టిక్ (గృహ వినియోగ సిలిండర్) ఎల్‌పీజీ సిలిండర్ ధరలను మాత్రం మార్చలేదు ఆయిల్ మార్కెటింగ్ సంస్థలు. ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్ ధరలు స్థిరంగానే కొనసాగుతు న్నాయి. సాధారణంగా కమర్షియల్, డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలకు సంబంధించి ప్రతి నెల మొదటి రోజున సమీక్షిస్తాయి చమురు సంస్థలు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఇలా ధరలను మారుస్తుంటాయి.

# అర్జెంట్‌గా మనీ కావాలా?




మీకు అత్యవసరంగా డబ్బులు అవసరమయ్యాయా? క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉందా? అయినే నో టెన్షన్. మీరు మీ ఎల్ఐసీ పాలసీపై చాలా తక్కువ వడ్డీకే రుణం తీసుకోవచ్చు. మరి దీని అర్హతలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి? అనే వివరాలు తెలుసుకుందాం. అనుకోని సంఘటన జరిగినట్లు అత్యవసరంగా పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతాయి. అప్పుడు ఏం చేయాలో తోచదు. బ్యాంకులో రుణం తీసుకోవడం అంటే కాస్త సమయం తీసుకుంటుంది. వడ్డీ రేట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి. క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్న వారికి బ్యాంకులు లోన్ ఇచ్చేందుకు ఇష్టపడవు. అలాంటి వారి కోసం ఓ మంచి అవకాశం ఉంది. చాలా తక్కువ వడ్డీకే, క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నా లోన్ పొందే సులభమైన మార్గం. అదే ఎల్ఐసీ పాలసీ పై లోన్ తీసుకోవడం. మీ వద్ద ఎల్ఐసీ పాలసీ ఉంటే చాలా వేగంగా తక్కువ వడ్డీకే లోన్ పొందే అవకాశం ఉంది. ఆ వివరాలు ఇప్పుడు మనం తెలుసుకుందాం. భారతీయ జీవిత బీమా సంస్థలో పాలసీ కలిగిన వారు ఈజీగా లోన్ తీసుకొచ్చు. పాలసీ స్వాధీన విలువలో 90 శాతం వరకు రుణంగా ఇస్తుంది ఎల్ఐసీ. అయితే, ఎల్ఐసీ ఎండోమెంట్ పాలసీదారులకు మాత్రమే ఈ లోన్ పొందే అర్హత ఉంటుంది. ఆరు నెలలకోసారి వడ్డీ చెల్లిస్తూ పాలసీ గడువు ముగిసే వరకు అసలు చెల్లించకుండా లోన్ కొనసాగించే వెసులుబాటు ఉంది. మెచ్యూరిటీ తర్వాత వచ్చే మొత్తం నుంచి ఎల్ఐసీ లోన్ మొత్తాన్ని మినహాయించుకుంటుంది. లేదా పాలసీదారుడు మరణిస్తే పరిహారం నుంచి ఆ మేరకు తగ్గించుకుంటుంది. ఒక వేళ వడ్డీ కూడా చెల్లించకుంటే, పాలసీని ముందే టెర్మినేట్ చేసే హక్కు ఎల్ఐసీకి ఉంటుందని గుర్తుంచుకోవాలి.

అర్హతలు ఇవే.. ఎల్ఐసీ నుంచి లోన్ తీసుకోవాలంటే పాలసీ తీసుకుని కనీసం 3 సంవత్సరాలు నిండి ఉండాలి. మీ ఇన్సూరెన్స్ పాలసీకి సరెండర్ వ్యాల్యూ ఉండాలి. పాలసీ బాండ్?ను ఎల్ఐసీకి ఇవ్వాలి. ఇంకా అర్హత ఉంటే అదే పాలసీపై రెండో రుణం కూడా తీసుకునేందుకు వీలుంది. ఎల్ఐసీ కాకుండా ఇతర ఆర్థిక సంస్థల నుంచి సైతం మీ పాలసీపై లోన్ తీసుకోవచ్చు. కాకపోతే ఎల్ఐసీ సరెండర్ విలువపై 90 శాతం వరకు లోన్ ఇస్తే ఇతర సంస్థలు ఇంత కంటే తక్కువ మొత్తం ఇస్తాయి.ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎల్ఐసీ వెబ్సైట్లో ఆన్లైన్ సర్వీసెస్ సెక్షన్‌లో ఆన్లైన్ లోన్ ఆప్షన్ ఎంచుకోవాలి. ఆ తర్వాత రిక్వెస్ట్ ఫర్ ద లోన్ ఆప్షన్ కనిపిస్తుంది. కొత్తగా రుణం తీసుకోవాలనుకునే వారి కోసం మరో ఆప్షన్ కూడా ఉంటుంది. పాలసీదారుడి బ్యాంకు ఖాతాలో లోన్ మొత్తం జమ అవుతుంది. అందుకే దీనికంటే ముందు ఎల్ఐసీకి ఇచ్చిన బ్యాంకు అకౌంట్ వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. మీ ఏజెంటు ద్వారా కూడా ఎల్ఐసీ పాలసీపై లోన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. లేదంటే నేరుగా ఎల్ఐసీ ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లి అప్లై చేసుకోవచ్చు. ఏ విధానంలో దరఖాస్తు చేసినా, రుణం మాత్రం మీ బ్యాంకు అకౌంట్?లోనే జమ చేస్తారు. మీరు లోన్ను బ్యాంకు ద్వారా చెల్లించవచ్చు. లేదా ఎల్ఐసీ కార్యాలయానికి నేరుగా వెళ్లి అయినా చెల్లించవచ్చు. అత్యవసర సమయాల్లో వేగంగా రుణం పొందొచ్చు. పర్సనల్ లోన్ కంటే వడ్డీ రేటు చాలా తక్కువ. క్రెడిట్ స్కోర్‌తో అవసరం లేదు. ఏ ఇతర అర్హత పత్రాలను ఇవ్వాల్సిన పనిలేదు. అలాగే పాలసీదారుడు అకాల మరణం చెందితే, పాలసీ బెనిఫిట్స్ను కుటుంబానికి అందజేస్తారు.

# యూనివర్సిటీలో కాల్పులకు తెగబడిన విద్యార్థి..



తండ్రితో గొడవపడి.. అతడ్ని కాల్చి చంపిన ఓ విద్యార్థి.. అటు నుంచి నేరుగా తాను చదువుకుంటోన్న యూనివర్సిటీకి వచ్చాడు. అతడు తొలుత ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతోనే అక్కడకు చేరుకుని.. చివరకు మరో దారుణానికి ఒడిగట్టాడు. తోటి విద్యార్థులపై విచక్షణారహి తంగా కాల్పులు జరిపాడు. అత్యంత ఘోరమైన ఈ ఘటన ఐరోపా దేశం చెక్ రిపబ్లిక్ రాజధాని ప్రేగ్ నగరంలో చోటుచేసుకుంది. ఆ దేశ చరిత్రలోనే తొలిసారి ఇంతటి దారుణం జరగడం గమనార్హం. మధ్య ఐరోపా దేశం చెక్ రిపబ్లిక్‌లో గురువారం దారుణమైన ఘటన చోటుచేసుకుంది. రాజధాని ప్రేగ్ నగరంలోని చార్లెస్ యూనివర్సిటీలో ఓ విద్యార్థి కాల్పులకు తెగ బడ్డాడు. ఈ ఘటనలో కనీసం 15 మంది మృతి చెందగా... మరో 30 మంది వరకూ గాయప డ్డారు. కాల్పుల సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడ్ని హతమార్చారు. యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీలోని ఫిలాసఫీ డిపార్ట్‌మెంట్ వద్ద ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిందిత విద్యార్థి తొలుత తన తండ్రిని చంపి ఆపై యూనివర్సిటీకి వచ్చి కాల్పులకు తెగబడ్డట్టు సమాచారం.

తండ్రి హత్యలో నిందితుడి కోసం పోలీసుల గాలింపు చేపట్టిన తరుణంలోనే ప్రేగ్ నగరానికి చేరుకుని ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీస్ చీఫ్ మార్టిన్ వాండ్రసెక్ తెలిపారు. ఆత్మహత్య చేసుకోడానికి నిందితుడు ప్రేగ్‌కు వస్తున్నట్టు తెలుసుకుని.. అతడి కోసం ఛార్లెస్ యూనివర్సిటీ ఫిలాసఫీ విభాగం భవంతిలో పోలీసులు గాలిస్తుండగా మరో భవనంలోకి వెళ్లాడు. కాగా, గతంలో రష్యాలో జరిగిన ఇటువంటి ఘటనను స్ఫూర్తిగా తీసుకుని నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడని పోలీసులు పేర్కొన్నారు.

ఈ ఘటనపై చెక్ రిపబ్లిక్ అధ్యక్షుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధిత కుటుంబాలకు తన సంతాపం తెలియజేశారు. ఈ ఘటనపై ఇతర ఐరోపా దేశాధినేతలు విచారం వ్యక్తం చేశారు. 1993లో స్వతంత్ర దేశంగా చెక్ అవతరించిన తరువాత మొదటిసారి జరిగిన అత్యంత దారుణమైన కాల్పుల ఘటన ఇదే. దీంతో యావత్ దేశం షాక్‌లో కూరుకుపోయింది. చెక్ హెూమ్ మంత్రి విట్ రకుస్న్ మాట్లాడుతూ... ఘటనలో వేర్పాటువాద లేదా తీవ్రవాద కోణం లేదన్నారు. నిందితుడు తన స్వస్థలం హెూస్టన్‌లో గురువారం ఉదయం తండ్రి చంపి.. రాజధానికి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో వచ్చాడని అన్నారు. తరువాత అతడి ఇంటిలో చేసిన తనిఖీల్లో ప్రేగ్‌లో డిసెంబరు 15న మరొక వ్యక్తి, అతడి 2 నెలల కుమార్తెను హత్య చేసినట్టు ఆధారాలు బయటపడ్డాయి. అయితే, విద్యార్థికి గతంలో ఎటువంటి క్రిమినల్ రికార్డు లేదని అధికారులు చెప్పారు. ముష్కరుడి ఒంటిపై తీవ్ర గాయాలున్నాయని, అయితే అతడు తనను తాను చంపుకున్నాడా లేదా పోలీసులు జరిపిన కాల్పుల్లో కాల్చి చంపబడ్డాడా అనేది స్పష్టంగా తెలియరా లేదని పేర్కొన్నారు. దుండుగుడి కాల్పుల నుంచి తప్పించుకోడానికి పలువురు విద్యార్థులు భవంతిపై నుంచి దూకి ప్రాణాలు కాపాడుకు న్నారు. ఈ క్రమంలో వారికి గాయాలైనట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



# పూంఛ్ దాడికి ముందు ఉగ్రవాదుల రెక్కీ..

జమ్మూ కాశ్మీర్‌లో సైన్యంపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులు ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగినట్లు అధికారులు చెబుతు న్నారు. ఈ ఘటనపై విచారణ జరుపుతున్న అధికారులకు సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సైనికుల వాహనాలు వెళ్తాయని తెలిసి.. ఆ ప్రాంతంలో ముందు గానే ఉగ్రవాదులు రెక్కీ నిర్వహిం చినట్లు సైనిక ఉన్నతాధికారులు గుర్తించారు. నెల రోజుల వ్యవధిలోనే ముష్కరులు రెండుసార్లు దాడులకు దిగడం తీవ్ర కలకలం రేపుతోంది. జమ్మూ కాశ్మీర్‌లో సైనికులు వెళ్తున్న వాహనాలపై గురువారం ఉగ్రవాదులు కాల్పు లకు తెగబడిన ఘటన యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు అమరులు అయ్యారు. గత నెల రోజుల వ్యవధిలోనే రెండోసారి ఇలాంటి ఘటన చోటు చేసుకోవడం తీవ్ర సంచలనంగా మారింది. అయితే ఈ దాడికి పాల్పడేందుకు ముష్కరులు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకున్న ట్లు తెలుస్తోంది. ముందుగా ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి.. ఆ తర్వాత మూల మలుపు వద్ద కొండల్లో దాక్కొని దాడులు చేసినట్లు భద్రతా అధికారులు గుర్తించారు. ఈ ఘటనపై ఇప్పటికే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గురువారం జమ్మూ కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో సైనికులను తరలిస్తున్న రెండు వాహనాలపై ఉగ్రవాదులు భీకర కాల్పులకు తెగబడ్డారు. అయితే అక్కడే కొండపై నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు అధికారులు వెల్లడించారు. అయితే దాడికి ముందు ఉగ్రవాదులు ఆ ప్రాంతంలో రెక్కీ నిర్వహించి నట్లు తెలుస్తోంది. పూంఛ్ జిల్లాలోని ధేరా కి గాలి, బుఫ్లియాజ్ మధ్య గల ధత్యార్ మోర్ వద్ద గురువారం మధ్యాహ్నం 3.45 గంటలకు సైనికులపై ఉగ్రవాదులు దాడి చేశారు. సైనిక వాహనాలపై బుల్లెట్ల వర్షం కురిపించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురు కాల్పులు జరపగా.. అప్పటికే వారు అక్కడి నుంచి పారిపోయినట్లు సైనిక ఉన్నతాధికారులు గుర్తించారు. అయితే ఉగ్రవాదులు చేసిన దాడిలో ఐదుగురు సైనికులు అమరులయ్యారు. అయితే ధేరా కి గాలి, బుఫ్లియాజ్ మార్గంలో ప్రమాదకరమైన మూలమలుపు ఒకటి ఉంది. దీంతో అక్కడే సైనిక వాహనాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు నిర్ణయించుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉన్న కొండల్లో ముందుగానే నక్కి ఉన్న ముష్కరులు.. ఆ ప్రమాదకరమైన మూల మలుపు వద్ద సైనిక వాహనాలు నెమ్మదిగా ప్రయాణించగానే కాల్పులకు దిగారు. వాహనాలు స్లోగా వెళ్తున్నప్పుడు సులువుగా దాడి చేయవచ్చని.. ముష్కరులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దాడి కోసం ఉగ్రవాదులు ముందుగానే రెక్కీ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ధేరా కి గాలి ప్రాంతంలో ఓ ఆపరేషన్ కోసం సైనికులను తరలిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ముగ్గురు లేదా నలుగురు ఉగ్రవా దులు కొండల్లో నక్కి ఉండి కాల్పులకు పాల్పడినట్లు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దాడి జరిగిన ప్రాంతంలో భద్రతా సిబ్బంది కార్డన్ సెర్చ్ చేపట్టి అనువణువూ గాలిస్తున్నారు. డాగ్ స్క్వాడ్‌లతో పాటు డ్రోన్లను ఉపయోగించి గాలింపు ఆపరేషన్ చేపట్టారు. అవసరమైతే అదనపు భద్రతా సిబ్బందిని మోహరించి ముష్కరులను పట్టుకుంటామని ఆర్మీ అధికారులు ప్రకటించారు.ఈ దాడికి బాధ్యత తమదే అని పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్ ఇప్పటికే ప్రకటించుకుంది. మరోవైపు.. సైనికులపై ఉగ్రవాదులు కాల్పులు చేయడం నెల రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం పెను సంచలనంగా మారింది. గత నెల రాజౌరీ జిల్లాలో ఉగ్రవాదులు ఇలాగే గుహల్లో నక్కి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఆ ఘటనలో ఇద్దరు యువ కెప్టెన్లు, ముగ్గురు జవాన్లు అమరులయ్యారు.

# లారీ డ్రైవర్లకు ఉచితంగా టీ

శివరామచారి రాత్రి పూట హైవేలపై లారీలు వెళ్తూ ఉంటాయి. లారీ డ్రైవర్లు నిద్ర లేకుండా వందల కిలోమీటర్లు డ్రైవింగ్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలోనే ప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి. దీంతో రాత్రి పూట రోడ్ యాక్సిడెంట్‌లను నివారించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లారీ డ్రైవర్లకు ఉచితంగా టీలు సరఫరా చేయాలని నిర్ణయించింది. వేడి వేడి టీ తాగడం వల్ల నిద్ర మత్తు వదిలి ప్రమాదాలు జరగ కుండా ఉంటాయని భావిస్తోంది. అతి వేగం, నిద్రమత్తు కారణంగానే రాత్రి పూట చాలా ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. నిరంత రాయంగా లారీ డ్రైవర్లు వందల కిలోమీటర్లు ప్రయాణించడం వల్ల అలసటతో నిద్రమత్తు వచ్చి ప్రమాదాలకు కారణం అవుతూ ఉంటాయి. అయితే ఇలాంటి ప్రమాదాలు అర్ధరాత్రులు చోటు చేసుకోకుండా ఒడిశా ప్రభుత్వం కొత్త ప్రయత్నానికి తెర తీసింది.



రాత్రి పూట హైవేలపై ప్రయాణించే లారీ డ్రైవర్లకు నిద్రమత్తు వదిలేలా వేడి వేడి టీని ఉచితంగా అందించాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే హైవేలపై ఉన్న దాబాల్లో లారీ డ్రైవర్లకు ఉచితంగా ఛాయ్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. హైవేల పక్కన ఉన్న దాబాలు, హెూటళ్లలో లారీ డ్రైవర్లకు ఉచితంగా టీ అందించాలని ఒడిశా ప్రభుత్వం సూచించింది. ఈ కార్యక్రమం అమలులో భాగంగా ముందుగా రోజూ రాత్రి 3 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు ఫ్రీ ఛాయ్ ఇవ్వనున్నట్లు చెప్పింది. అయితే ఈ పూర్తి ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఒడిశా రవాణా శాఖ మంత్రి టుకుని సాహు గురువారం వెల్లడించారు.


రహదారులపై తరచూ జరుగుతున్న ప్రమాదాల్లో ఎంతోమంది చనిపోతున్నారని.. ఈ పరిస్థితిని నియంత్రించాలని సీఎం నవీన్ పట్నాయక్ ఆదేశాలు జారీ చేశారని మంత్రి టుకుని సాహు చెప్పారు. హెల్మెట్‌లు లేకుండా బైక్‌లు నడపకూడదని ఇప్పటికే ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు వివరించారు.




మరోవైపు.. సరకు రవాణా వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు రాత్రిళ్లు నిద్రలేమితో ఉంటారని.. అలాంటి వారికి హైవేలపై ఉండే దాబాలు, హెూటళ్లలో ఫ్రీ టీ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

టీ తాగిన తర్వాత లారీ డ్రైవర్లు కొద్దిసేపు రెస్ట్ తీసుకునేలా హైవేల పక్కన కొన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఒడిశా ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతోపాటు ఒడిశాలోని 30 జిల్లాల్లో లారీ టెర్మినల్స్ నిర్మిస్తున్నామని.. అందులో లారీ డ్రైవర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. డ్రైవర్లు నిద్రపోవడానికి, స్నానాలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు.

క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ



# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?











స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.

హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..

రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.

ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.

# జుట్టు పొడిబారిందా..











శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురువుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.

గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.

మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే











మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది. మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రొటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.

హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.

మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# ఈ స్వీట్స్ చేస్తే ఇంటిల్లిపాది ఎంజాయ్ చేస్తారు..



క్రిస్మస్ వేడుకలకి నెల రోజుల ముందు స్వీట్స్ చేసుకుంటారు. క్రిస్మస్ కోసం ఇంట్లో ఎన్నో స్వీట్స్ తయారు చేస్తారు. మరికొందరు బయటి నుంచి తెచ్చుకుంటున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇలాంటి కేక్స్‌ని ఇష్టంగా తింటారు. మరి అలాంటి కేక్స్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. వీటిని ఎక్కువగా కేరళలో చేస్తారు. అయితే, మన దగ్గర కూడా వీటిని చాలా మంది ఇష్టంగా చేసుకుని తింటారు. పిండి, చక్కెర, గుడ్లు, కొబ్బరిపాలతో తయారు చేసి నూనెలో డీప్ ఫ్రై చేస్తారు. ఇవి చూడ్డానికి పూరేకుల్లా ఉంటాయి. కాబట్టి, వీటికి ఈ పేరు వచ్చింది.





కజ్జికాయలు.. చూడగానే చాలా మందికి నోరూరుతుంటుంది. ఇవి కూడా క్రిస్మస్ స్వీట్స్‌ల్లో ఒకటి. వీటిని చక్కగా కొబ్బరి, జీడిపప్పు, సెమోలినా, ఎండుద్రాక్షలతో చేస్తారు. బయట క్రిస్పీగా లోపల టేస్టీగా భలే ఉంటాయి. వీటిని హ్యాపీగా తినొచ్చు. వీటిని కర్ణాటక కుస్వార్, గోవాలోని కన్సోదాల్లో ఎక్కువగా చేసుకుని తింటారు.




గవ్వలు.. వీటిని కూడా మంది చేస్తారు. చక్కని స్నాక్స్ అని చెప్పొచ్చు. ఇవి పిల్లలు ఎక్కువగా తింటారు. పిండిని ముద్దని సముద్రపు గవ్వల్లా వీటిని చేసి పాకంలో వేస్తారు. వీటితో కావాలంటే కారం గవ్వలు కూడా చేయొచ్చు.



వీటిని ఎక్కువగా గోవా, మహారాష్ట్రలో చేస్తారు. ప్లమ్ కేక్.. క్రిస్మస్ కేక్స్ అనగానే ప్లమ్ కేక్ చాలా స్పెషల్. ఇది డ్రై ఫ్రూట్స్, నట్స్‌ని ఆల్కహాల్‌లో నానబెట్టిన దానిలో పిండి కలిపి చేస్తారు. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. లేదా బేకరీల్లో నుంచి తెచ్చుకుని చేయొచ్చు.

# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..













మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కల్‌నే అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..

చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది. మీ ఆభరణాలని చింతపండు రసంలో నానబెట్టండి. తర్వాత ఓ చిన్న బ్రష్ తీసుకుని సబ్బుతో రుద్దాలి దీని వల్ల నగలు కొత్తవాటిలా మెరుస్తాయి.

నానబెట్టడం.. ముందుగా జ్యువెలరీని క్లీన్ చేయాలంటే సబ్బు నీటిలో నానబెట్టండి. ఇందుకోసం నీటిలో సబ్బుని కలిపి అందులో నానబెట్టండి. అయితే, రంగు పోతుందనేకునేవాటిని అందులో పెట్టొద్దు. బంగారు, వెండి నగల్ని మాత్రమే చేయాలి. తర్వాత చిన్న బ్రష్‌తో క్లీన్ చేయాలి. దీని వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.


# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..











మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు.


మందారపువ్వు.. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి..

దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

ఉదయం


# మెగా ఛాన్స్





'ఈ రోజుల్లో' అనే చిన్న సినిమాతో దర్శకుడిగా పరిచయమైన మారుతి.. వెంకటేష్, నాగ చైతన్య, నాని, శర్వానంద్, సాయి ధరమ్ తేజ్ వంటి మీడియం రేంజ్ మార్కెట్ ఉన్న హీరోలతో వర్క్ చేశారు. ఇప్పుడు ఏకంగా ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ తోనే సినిమా చేసి స్టార్ లీగ్ లో ఎంటరయ్యారు. దీని తర్వాత మారుతీ సినిమా ఏంటనేది ఇంకా క్లారిటీ రాలేదు. అయితే ఆయన మెగాస్టార్ చిరంజీవితో వర్క్ చేయాలని ఆశ పడుతున్నారు.

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కించిన 'ది రాజాసాబ్' సినిమా సంక్రాంతి కానుకగా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మిక్స్ టాక్ తెచ్చుకున్నప్పటికీ, రిలీజైన 4 రోజుల్లో 201 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను సొంతం చేసుకోగలిగింది. ఈ నేపథ్యంలో దర్శకుడు మారుతి ఓ ఇంటర్వ్యూలో తన ఆనందాన్ని పంచుకున్నారు. 'రాజా సాబ్ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కుతోందని, సంక్రాంతి హాలీడేస్ బిగిన్ కాకముందే ఈ సినిమా రూ.200 కోట్ల మార్క్ టచ్ చేయడం హ్యాపీగా ఉందని ఆయన అన్నారు.

చిరంజీవితో త్వరలో ఓ సినిమా చేస్తానని ఓ ప్రశ్నకు సమాధానంగా మారుతి చెప్పారు. తాను మెగా అభిమానిని మరోసారి గుర్తు చేశారు. "ప్రస్తుతం 'రాజా సాబ్ సినిమానే నా ఆలోచనల్లో ఉంది. చిరంజీవితో సినిమా చేసే అవకాశం వస్తే, నా లైఫ్ సర్కిల్ ఫుల్ అయినట్లు భావిస్తా. ఆయన అభిమానిని నేను" అని మారుతి అన్నారు. మారుతి స్టేట్మెంట్ తో చిరుతో సినిమా చేయబోతున్నారనే చర్చలు ఊపందుకున్నాయి. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇప్పట్లో ఈ కాంబినేషన్ సాధ్యం అవుతుందా? లేదా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

'మన శంకర వరప్రసాద్ గారు' మూవీతో హిట్టు కొట్టిన చిరంజీవి.. శ్రీకాంత్ ఓదెల, బాబి కొల్లి సినిమాలు లైన్ లో పెట్టారు. ముందుగా శ్రీకాంత్ ఓదెల సినిమా, ఆ తర్వాత బాబి 'మెగా 158' సినిమా ఉంటుందని టాక్ నడుస్తోంది. ఈ రెండు సినిమాల ఫలితాలపై మెగాస్టార్ తదుపరి సినిమాల లైనప్ ఉంటుంది. అయితే మారుతి ఇప్పటికే చిరుకి ఓ కథ చెప్పి ఒప్పించినట్లుగా తెలుస్తోంది. ఆ మధ్య మారుతి ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించారు.



# యాక్షన్ సీక్వెన్స్

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ' పెద్ది ' ప్రస్తుతం టాలీవుడ్‌లో అత్యంత హైప్ క్రియేట్ చేస్తున్న ప్రాజెక్ట్‌గా నిలిచింది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీష్ కిలారు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రామ్ చరణ్ సరసన బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ కథనాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ గ్రామీణ నేపథ్య స్పోర్ట్స్ రివేంజ్ డ్రామాకు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, 'చికిరి చికిరి' పాట సినిమాపై అంచనాలను భారీగా పెంచాయి. ఫోక్ టచ్‌తో కూడిన ఎనర్జిటిక్ రిథమ్, రామ్ చరణ్ మాస్ లుక్, బాడీ లాంగ్వేజ్ ఈ పాటను చార్ట్‌బస్టర్‌గా మార్చాయి. సోషల్ మీడియాలో ఈ సాంగ్ రీల్స్, షార్ట్ వీడియోల రూపంలో విపరీతంగా వైరల్ అవుతూ 'పెద్ది'పై నమ్మకాన్ని మరింత బలపరిచింది. ఇదిలా ఉండగా, సినిమాను చెప్పిన తేదీకే ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే లక్ష్యంతో చిత్ర బృందం నిర్విరామంగా శ్రమిస్తోంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణను మేకర్స్ ప్రారంభించారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో రామ్ చరణ్‌తో పాటు కీలక తారాగణంపై యాక్షన్ సన్నివేశాలను అత్యంత శక్తివంతంగా తెరకెక్కిస్తున్నారు. ఆటలతో ముడిపడిన ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో రామ్ చరణ్ ఆట కూలీ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఫస్ట్ హాఫ్ కట్ సిద్ధమైందని, సెకండ్ హాఫ్‌కు సంబంధించిన నిర్మాణానంతర పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలుస్తోంది. ఈ నెలాఖరు కల్లా టాకీ పార్ట్ మొత్తాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా యూనిట్ ముందుకు సాగుతోంది. అయితే వాటికి మేకర్స్ స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. ఏఆర్ రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ట్వీట్‌లో ఈ చిత్రాన్ని మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మరోసారి అధికారికంగా ప్రకటించారు. దీంతో సినిమా వాయిదా పడుతుందన్న ప్రచారానికి పూర్తిగా చెక్ పడింది. 'గేమ్ ఛేంజర్' వంటి భారీ అంచనాల మధ్య వచ్చిన సినిమా నిరాశపరిచిన నేపథ్యంలో రామ్ చరణ్ నుంచి వస్తున్న తదుపరి చిత్రం కావడంతో 'పెద్ది'పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. కథ, స్కేల్, ఎమోషన్, సంగీతం అన్నీ కలిసి ఈ సినిమాను రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిపే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు



# టోకరా...

ప్రముఖ సినీ దర్శకుడు తేజ కుమారుడు, వ్యాపారవేత్త అమితవ్ తేజ దారుణంగా మోసపోయారు. ట్రేడింగ్ ద్వారా అధిక లాభాలు వస్తాయని నమ్మించి ఓ జంట ఆయన నుంచి రూ. 63 లక్షలు కాజేసింది. మోసపోయానని గ్రహించిన అమితవ్ జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించడంతో ఈ ఘటన వెలుగుచూసింది. వ్యాపార పనుల నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్న అమితవ్ తేజకు 2025 ఏప్రిల్‌లో మోతీనగర్‌కు చెందిన యార్లగడ్డ అనూష, కొండపనేని ప్రణీత్ దంపతులతో పరిచయం ఏర్పడింది. తాము ట్రేడింగ్ నిపుణులమని, పెట్టుబడి పెడితే అనూహ్య లాభాలు వస్తాయని వారు నమ్మబలికారు. ఒకవేళ నష్టాలు వస్తే, తాము నివసిస్తున్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌ను రాసిస్తామని హామీ ఇచ్చారు. వారి మాటలను నిజమని నమ్మిన అమితవ్ పెట్టుబడి పెట్టేందుకు అంగీకరించారు. ఈ క్రమంలో వారంలోనే రూ. 9 లక్షల లాభం వచ్చిందంటూ అమితవ్‌కు కొన్ని నకిలీ పత్రాలను చూపించారు. ఇది నిజమని నమ్మిన అమితవ్ విడతల వారీగా మొత్తం రూ. 63 లక్షలను ఆ దంపతులకు అందజేశారు. అయితే, నెలలు గడుస్తున్నా అటు లాభాలు కానీ, ఇటు అసలు కానీ తిరిగి రాకపోవడంతో ఆయనకు అనుమానం వచ్చింది. వారిని నిలదీయగా ముఖం చాటేశారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన అమితవ్, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు

# ఎల్లమ్మ అప్డేట్



టాలీవుడ్ లో ఎన్నో నెలలుగా వార్తల్లో ఉన్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'. 'బలగం' వంటి బ్లాక్ బస్టర్ మూవీ తర్వాత డైరెక్టర్ కమ్ యాక్టర్ వేణు యెల్దండి తలపెట్టిన చిత్రమిది. ఎప్పుడో సెట్స్ మీదకు వెళ్లాల్సిన ఈ సినిమా.. వివిధ కారణాలతో లేట్ అవుతూ వచ్చింది. ఈ గ్యాప్ లో వేణు కథ చాలామంది హీరో హీరోయిన్ల దగ్గర తిరిగింది. కానీ హీరో హీరోయిన్లుగా ఎవరు నటిస్తున్నారు? ఎప్పుడు షూటింగ్ స్టార్ట్ చేస్తారు? వంటి విషయాలపై క్లారిటీ లేకుండా పోయింది. అయితే ఎట్టకేలకు ఈ సినిమా అప్డేట్ వచ్చేసింది. 'బలగం' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన వేణు యెల్దండి.. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. తెలంగాణ పల్లెటూరి సంస్కృతిని, అనుబంధాలను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరించారు. ఆ సినిమా కమర్షియల్ సక్సెస్‌తో పాటు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఎన్నో అవార్డులను కైవసం చేసుకుంది. దీంతో వేణు రెండో సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో 'ఎల్లమ్మ' అనే సినిమా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే మూడేళ్లు కావొస్తున్నా ఈ చిత్రం సెట్స్ మీదకు వెళ్లలేదు. ఈ క్రమంలో నటీనటుల గురించి సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వినిపించాయి. వాటన్నిటికీ ఫుల్ స్టాప్ పడుతూ, తాజాగా దర్శకుడు వేణు అభిమానులకు తీపి కబురు అందించారు. "బలగం' సినిమాని మీరందరూ ఎంతగానో ఆదరించారు.. ఆశీర్వదించారు. ఈ సినిమా నాకు ఎంతో ఇచ్చింది. జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందించారు. అందరికీ మరొక్కసారి థ్యాంక్యూ సో మచ్. నా రెండో సినిమా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో త్వరలోనే మొదలు కాబోతోంది. ఆ సినిమాకి సంబంధించిన వివరాలను ఒక గ్లింప్స్ ద్వారా చూపించాలని అనుకుంటున్నాను. సంక్రాంతికి ఆ గ్లింప్స్ మీ ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని కూడా ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని వేణు అన్నారు. ఎల్లమ్మ' సినిమాలో మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ హీరోగా నటించనున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తెలంగాణ గ్రామీణ నేపథ్యం ఈ చిత్రం ఉండబోతోందని సినీ

# కచ్చితంగా నమ్ముతారు



శర్వానంద్ హీరోగా నటించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ' నారీ నారీ నడుమ మురారి ' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సామజవరగమన'తో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రామ్ అబ్బరాజు దర్శకత్వం వ హించిన ఈ చిత్రంలో సంయుక్త మీనన్ , సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. శ్రీవిష్ణు స్పెషల్ క్యామియోలో కనిపించనుండటం సినిమాపై ఆసక్తి ని పెంచింది. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించగా, విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు. అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకున్న 'నారీ నారీ నడుమ మురారి' జనవరి 14న సాయంత్రం ప్రీమియర్ షోలతో థియేటర్లలోకి రానుంది. సంక్రాంతి ఫెస్టి వల్ సీజన్‌కు తగ్గట్టు ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందినట్లు చిత్ర బృందం చెబు తోంది.

తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా నిర్వహించిన ఓ ఈవెంట్‌లో సీనియర్ నటుడు నరేష్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. తన స్పీచ్‌లో నరేష్ ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడుతూ, ఈ సినిమా తన కెరీర్‌లోనే ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. "సామజవరగమనతో నరేష్ వర్షన్ 2.0 మొదలైంది. అక్కడి నుంచి మళ్లీ కొత్తగా స్టార్ట్ అయినట్టే. ఇప్పుడు 'నారీ నారీ నడుమ మురారి' నరేష్ వర్షన్ 3.0 కాకపోతే నేను సినిమాలు మానేస్తాను" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఈవెంట్‌కు వచ్చిన అభిమానులను ఆకట్టుకున్నాయి. ఇక సినిమాపై తనకు ఉన్న నమ్మకాన్ని మరింత బలంగా చెబుతూ, "మీడియాతోనో, జనాలతోనో నేను ఎప్పుడూ ఛాలెంజ్‌లు పెట్టను. కానీ ఈ సినిమాపై నాకు గన్ షాట్ నమ్మకం ఉంది. ఇది నా కెరీర్‌లో బెస్ట్ రోల్స్‌లో ఒకటి కాదూ ది బెస్ట్ రోల్ అని చెప్పగలను" అంటూ నరేష్ స్పష్టం చేశారు.

# గట్టిగా దొరికేశాను



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమా భారీ విజయం సాధించింది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం నిర్వహించిన థంక్యూ మీట్‌లో, దర్శకుడు అనిల్ రావిపూడి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని, సినిమా కథను ఎంత వేగంగా రాశారో వివరించారు. ప్రతి సీన్‌కు చిరంజీవి ఇన్స్పిరేషన్ అని తెలిపారు.

అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "ఈ సంక్రాంతిని కూడా నాకు ఇంత మెమొరబుల్ గా చేసిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ థంక్యూ సో మచ్. నేను మాటల్లో చెప్పలేను. మళ్లీ మళ్లీ ఇలాంటి మంచి సినిమాలు తీసి మీకు ఆనందాన్ని ఇచ్చి, దాని ద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటాను. అంతకుమించి నేనేమీ చేయలేను. ఇలాంటి అవకాశం ఇచ్చి, మెగా హిట్ ఇచ్చిన మెగాస్టార్ చిరంజీవికి థ్యాంక్స్. నేను స్క్రిప్ట్ రాయడానికి రెండు నుంచి మూడు నెలల టైమ్ పడుతుంది. డైలాగ్స్ తో కలిపి మూడున్నర నెలలో కథ రెడీ చేస్తాను. షాకింగ్ విషయం ఏంటంటే, 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమా కథని ఫస్టాఫ్ 15 రోజులు, సెకండాఫ్ 10 రోజుల్లో పూర్తి చేశాను. అంటే 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేశాను. నా కెరీర్ లో చాలా ఫాస్ట్ గా ఫినిష్ చేసిన స్క్రిప్ట్ ఇది. దానికి కారణం చిరంజీవి" అని అన్నారు.

'మీడియా మిత్రులు అందరికీ ధన్యవాదాలు. ప్రతి మీడియా సోదరుడు నాకు ఎంతగానో ప్రోత్సహించారు. వాళ్ళ పాజిటివ్ ఎనర్జీలను మర్చిపోలేను. అందరికీ పేరుపేరునా థ్యాంక్స్. సోషల్ మీడియాలో యూట్యూబ్ లో గత 15 రోజులుగా జరిగిన విధ్వంసం మామూలుది కాదు. దొరుకుతాడా? దొరకడా? అని. గట్టిగా దొరికేసాను.. ప్రేక్షకులకు గట్టిగా దొరికేశాను. టికెట్ పెట్టి చిరంజీవిని మేము ఇలా చూడాలి ..ఇలా సెలబ్రేట్ చేసుకోవాలి అని చూస్తున్న ప్రేక్షకులందరికీ గట్టిగా దొరికాను. మీమ్స్ ఫ్రెండ్స్ అందరూ.. ఏసుకునేవాళ్లు ఏసుకోండి. పొగిడేవాళ్లు పొగుడుకోండి. నేను మాత్రం మీమ్స్ చూసి నవ్వుకుంటాను.. ఎంజాయ్ చేస్తాను" అని అనిల్ నవ్వుతూ అన్నారు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.